
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 21, జనవరి, 2023 | 16 పేజీలు


## గొప్ప చారిత్రక ఆధ్యాత్మిక ప్రాంతం పాలకుర్తి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

16లో..



## బోసిపోతున్న పసినవ్వులు..!

2లో..

పెరిగిన సోషల్ మీడియా వినియోగం

పిల్లలపై తీవ్ర ప్రభావం

కొత్తపుంతలు తొక్కుతున్న టెక్నాలజీ

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :

ఆధునిక యుగంలో టెక్నాలజి ప్రాముఖ్యత రోజు రోజుకు పెరుగుతుంది. అన్ని రంగాలలో టెక్నాలజిని ప్రవేశపెడుతుండడంతో అవగాహన పెంపొందించుకుని వినియోగించుకుంటున్నారు. టెక్నాలజి అభివృద్ధి చెందడం ఫలితంగా ప్రయోజనాలు కలుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో సాంకేతిక అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది. పనులు సులువుగా త్వరితగతిన ఆధునిక టెక్నాలజితో పూర్తి చేసుకుంటున్నారు. అవగాహన ఉన్న వారు అవసరమున్న మేరకు ఉపయోగించుకుంటున్నారు. ఈ క్రమంలో సెల్‌ఫోన్‌ల వాడకం, సోషల్ మీడియా వినియోగం, నేటి యువతరం, పిల్లలపై ఎంతగానో ప్రభావం చూపుతుంది. రోజు వారీ పనులు చేస్తూనే వీటి వినియోగంపై దృష్టిసారిస్తున్నారు.

### మేడారంలో ముమ్మరంగా

## ఆలయ పనులు!



వివరాలు 2లో..

- గద్దెలపై భక్తులకు నీడ కోసం చలువ పందిళ్ళు
- ఆలయం చుట్టూ హైమస్ లైట్లు ఏర్పాటు
- రాత్రి సమయంలో సైతం భక్తులకు దేవతల దర్శనం
- పనులు 25లోగా పూర్తి అవుతాయని ధీమా
- మేడారం ఈవో రాజేందర్ వెల్లడి

తాడ్వాయి ప్రభాతవార్త :

మినీ జాతర సమీపించింది. భక్తుల రద్దీ పెరుగుతుంది. మహాశుద్ధ పౌర్ణమి ఇంకా పట్టుమని 10 రోజులే మిగిలింది. మేడారం దేవాదాయ శాఖ అధికారులు పనులను ముమ్మరం చేస్తున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెల చుట్టూ చలువ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల చుట్టూ కాకుండా ప్రధాన అర్చి గేటు నుండి గద్దెల ప్రాంగణం అంతా వెదురుతో చేసిన కర్రాలను పాతారు. వాటిపై తడికలను అల్లుతున్నారు.

### వినియోగదారునికి తమ హక్కులపై

## అవగాహన కల్పించాలి



16లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌరసరఫరాల ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి నిర్వహించారు.

### ఏసీబీకి చిక్కిన

## అవినీతి తిమింగలాలు

మేడారం కాంట్రాక్టు పనుల బిల్లులు చెల్లించడానికి లంచం డిమాండ్

లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికి ఐటీడీఏ ఏఇ,డీఇలు

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలంకలం సృష్టించాయి. ఐటీడీఏ ఏఇ, డీఈలు రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం ... ములుగుకు చెందిన సంజీవ అనే వ్యక్తి 2022, ఫిబ్రవరి నెలలో జరిగిన సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా ఫేయింటింగ్ కాంట్రాక్ట్‌కు సంబంధించిన రూ. 16 లక్షల పనిని పూర్తి చేసి బిల్లులు రాకపోవడంతో ఏఈ, డీఈలను సంప్రదించినట్లు తెలిపారు.







2లో..

# మేడారంలో ముమ్మరంగా ఆలయ పనులు!

(మొదటి పేజీ తరువాయి..)

పూరిళ్ళను ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేశారు. పనులను దేవాదాయ శాఖ సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. భక్తులకు ఎండ వడ తగలకుండా ఉంటుందని చలువ పందిళ్లు దోహదపడతాయని అన్నారు. ఇదిలా ఉండగా హైమస్ లైట్లను సైతం ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ లైట్ల వెలుతూరు విరాజిల్లుతుంది. భక్తులు రాత్రి సమయంలో సైతం దేవతలను దర్శించుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఈ సందర్భంగా ఈవో రాజేందర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. చర్యలను పటిష్టం చేసి తమ సిబ్బంది దగ్గరుండి పనులను పూర్తి చేసేందుకు ఎళ్ళవేళలా నిఘా ఉంటుందని అన్నారు. పనులను తొందరగా పూర్తి చేసినట్లు అయితే మిగతా పనుల వైపు దృష్టి పెట్టవచ్చునని అన్నారు. గురువారం రోజున ఐటిడిఏ పీవో అంకిత్ సందర్శించి పనులపై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులే మినీ జాతర సందర్భంగా పనులు తొందరగా పూర్తి చేసినట్లు అయితే మిగతా శాఖ అధికారులకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది మధుకర్, రఘుపతి, రాజేశ్వరరావు, వీరన్న, బాలకృష్ణ, మహిళా భక్తులు, తదితరులు ఉన్నారు.





# బోసి పోతున్న పసినవ్వులు

(మొదటి పేజీ తరువాయి..)

రోజు రోజకు సామాజిక మాధ్యమాల వాడకం పిల్లల్లో అధికమైంది. రోజులో ఎక్కువ సేపు సెల్‌ఫోన్‌లతో బిజీబిజీగా గడుపుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. సెలవు వచ్చిందంటే మరింత ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌లో సోషల్ మీడియాతో కాలక్షేపం చేస్తున్న సంఘటనలు నిత్యం చూడవచ్చు. వాట్సప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల వాడకంతో కలిగే లాభ నష్టాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జరుగుతున్న సంఘటనలను గమనిస్తే పిల్లల తల్లిదండ్రులకు స్పష్టమవుతున్నాయి. సెల్‌ఫోన్ సోషల్ మీడియాకు బానిసలైతే పిల్లల భవిష్యత్‌కు ఇబ్బంది కలగక తప్పదు. పలు సంస్థలు సర్వే నిర వ్రహించగా దేశవ్యాప్తంగా 40 శాతం మంది పిల్లలు ఆన్‌లైన్ గేమ్‌లకు, సామాజిక మాధ్యమాలకు బానిసలైనట్లు పేర్కొంటున్నాయి. ముున్ముందు మరింత పెరిగే అవకాశం లేకపోలేదంటున్నారు. 2019లో కోవిడ్ వ్యాప్తి తీవ్రమవడంతో విద్యా సంస్థలు మూసివేశారు. విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వాలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు కొనివ్వక తప్పలేదు. క్లాసులు వినలేక పోతున్నామని కొందరు పిల్లలు తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సెల్‌ఫోన్‌లు కొనిచ్చారు. దీంతో ఎక్కువ మంది పిల్లలు సామాజిక మాధ్యమాలకు అలవాటు పడ్డారు. రోజు రోజుకు వినియోగించే వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఫోన్ ఎలా ఆపరేట్ చేయాలో పిల్లలు పూర్తి స్థాయిలో తెలుసుకున్నారు. స్మార్ట్ ఫోన్‌లో ఉన్న ఫీచర్స్ అన్నీ తల్లిదండ్రులకు తెలియదు. పిల్లలు మాత్రం ఫీచర్స్ అన్నీ ఎలా ఆపరేట్ చేయాలో పూర్తి అవగాహన పెంచుకున్నారు. తెలియని ఫీచర్స్ తల్లిదండ్రులకు తెలియజేయడం, నేర్పే స్థాయికి ఎదిగారు. సామాజిక మాధ్యమాల్లో ప్రపంచాన్ని చూడవచ్చని, తెలియని విషయాలు తెలుసుకోవచ్చనే అభిప్రాయానికి పిల్లలు వచ్చారు. సామాజిక మాధ్యమాలు అధిక వినియోగంతో పిల్లలు అనుకున్న లక్ష్యం సాధించేందుకు నష్టం కూడా వాటిల్లుతుందని తల్లిదండ్రులు గమనించారు. ఇంటికి బంధువులు, స్నేహితులు వచ్చినప్పటికీ మాట్లాడే పరిస్థితి కూడా లేకుండా పోయింది. ఎవరి పని వారిదే అన్నట్లు పిల్లలు సామాజిక మాధ్యమాల వినియోగంలో మునిగి తేలేవారు. తలో వైపు కూర్చుని సెల్‌ఫోన్‌లు చూసుకోవడమే సరిపోయేది. ప్రస్తుతం కూడా ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. సోషల్ మీడియాపై పెద్దలు, పిల్లలు ఆధారపడుతుండడంతో మానసిక, శారీరక మార్పులు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. నిద్ర సరిపోకపోవడం, తీవ్రమైన ఒత్తిడి, తరుచుగా చికాకు పడడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. చదువుపై కూడా శ్రద్ధ తగ్గే పరిస్థితులు నెలకొ ంటున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ గేమ్ లింకుల పేరిట ఆర్థికంగా నష్టపోతున్నారు. సోషల్ మీడియాలో పిల్లలు మంచిని గ్రహించాలే తప్ప నష్టపోయే అంశాలను పరిగణనలోకి తీసుకుంటే భవిష్యత్ దెబ్బతింటుంది. అవసరం మేరకు మాత్రమే సామాజిక మాధ్యమాలను ఉపయోగిస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తవు. పిల్లలు, పెద్దలు రోజుకు 100 నుండి 150 సార్లు సెల్‌ఫోన్‌లను పరిశీలించుకుంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఎక్కువ శాతం సమాచారం వాట్సప్ ద్వారానే పంపుతుండడంతో ఎక్కువ పర్యాయాలు సెల్‌ఫోన్‌లను చెక్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని సందర్భాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు నచ్చజెప్పుతున్నప్పటికీ వినడం లేదు. పిల్లలు సామాజిక మాధ్యమాలకు మరింత బానిసలు కాకుండా ఉండేందుకు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గత ఐదేళ్లుగా సామాజిక మాధ్యమాల వినియోగం మరింత ఎక్కువైంది. టెక్నాలజి అభివృద్ధి చెందుతున్నా కొద్ది నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతీది తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

# ఓటర్ల జాబితాపై క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి



## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాష్‌రాజ్

**ఖమ్మం, జనవరి 20, ప్రభాతవార్త :** జిల్లాలో రాబోయే 15రోజుల్లో ఓటరు జాబితాల్లో ఉన్న పిఎస్ఈ ఎంట్రీలు 100శాంత ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి అయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాష్ రాజ్ శుక్రవారం పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అదికారి టి రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో జాతీయ ఓటర్ దినోత్సవం పీఎస్ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎంపిక కార్డుల పంపిణీ, ఓటర్ ఐడి తో ఆధార్ అనుసందానం ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ... జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు పూర్తి చేయాలని, ప్రతి జిల్లాలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన సాంగ్‌ను మైక్‌ల ద్వారా వినిపించిన అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని 80సంవత్సరాలు వయస్సు పైబడిన ఓటర్‌లను నూతన ఓటర్‌లను సన్మానించుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో పైతం ఓటరు దినోత్సవం వేడుకలను నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ లింకేజ్ అనుసందానం ప్రశంసనీయంగా ఉన్నదని, అర్బన్ ప్రాంతంలో ప్రణాళిక రూపొందించుకొని ఆధార్ లింకేజ్ ఎక్కువగా చేయాలనీ అధికారులను ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35వేల పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 12లోల పీఎస్ఈ ఎంట్రీలను బూత్ స్థాయి అధికారులు 100శాతం రాబోయే 15రోజుల్లో పీల్డ్ వెరిపికేషన్ పూర్తి చేయాలని, దానికి అవసరమైన చర్యలు తీఉకుంటూ విజయవంతం అయ్యే విధంగా జిల్లా ఎన్నికల అదికారులు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ... జిల్లాలో 100శాతం ఆధార్ లింకేజ్‌కి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, జిల్లా ఉపాదికల్పనాధికారి శ్రీరామ్, కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇట్టి బిల్లు డిసెంబర్ 2022 లోనే చెక్కు పాస్ అయిందని, కానీ ఇట్టి రూ. 16 లక్షల చెక్కును ఇవ్వడానికి ఏఈ, డీఇలు రూ. 90 లంచం డిమాండ్ చేయగా, సదరు వ్యక్తి ఈ నెల 10న ఏసీబీకి ఫిర్యాదు చేయగా శుక్రవారం సాయంత్రం ఏఇ హాబిద్ ఖాన్, డీఇ నవీన్ కుమార్‌లు రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వవిప్,**

**పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి20:** ప్రజాసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వధ్యేయమని, అన్నివర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా కృషిచేస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సమితిసింగారం గ్రామానికి చెందిన 80కుటుంబాలవారు కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌పార్టీలో చేరగా.. గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పెద్ద ఎత్తున ఇతరపార్టీల నుంచి బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతీకార్యకర్తను పార్టీ కంటికిరెప్పలా కాపాడుతుం దన్నారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, ముద్దంగుల కృష్ణ, ఈరెల్లి సత్యనారాయణ, సోమరాజు, గంగారపు రమేష్, గాండ్ల సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.





# గొల్ల కురుమలకు ప్రభుత్వం పెద్దపీట

జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న



నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం గొల్లకురుమలకు అన్ని విధాల సహకారం అందిస్తుందని జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట, ఎంఆర్వో కార్యాలయం ముందు తెలంగాణ గొరెలు, మేకల, పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల అభివృద్ధి కోసం గొరెల పంపిణీ కార్యక్రమం ప్రారంబి ంచిందని మొదటి విడత పూర్తయిందని త్వర లోనే రెండవ విడుత కార్యక్రమం కూడా ఆరం భించే ఆలోచనలో ఉందని వారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు ఉపయోగి ంచుకోవాలని వారు సూచించారు. గొల్లకురుమలు అన్ని రంగాల్లో ముందుండాలని నర్సంపేట ఎంఆర్వో వాసం రాంమూర్తి, నర్సంపేట బార్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్ అన్నారు. గొల్ల కురుమలు వృత్తిపరంగా గొరెలను కాచుకోవడం గాక ఉన్నత విద్యను అభ్యసించి వ్యాపార, రాజకీయాల్లో కూడా ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గొరెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా సహాయ కార్యదర్శి కుండె లింగస్వామి, యువ లాయర్ వడ్లాల వంశీకృష్ణయాదవ్, కౌన్సిలర్ జుర్రు రాజు, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, కంచె ఐలయ్య, నాంచారి కుమార స్వామి, ఆంబోతు రాజు, జక్క వెంకటేశ్వర్లు, నానబోయిన సుమన్, పండుగ అశోక్ బోళ్ల రాజ్‌కుమార్ వేల్పుల అఖిల్ పాల్గొన్నారు.

## హర్యాన గవర్నర్‌ను కలిసిన త్రిలోకేశ్వర్



నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు జిల్లా పార్టీ సభ్యుడు కల్యాల త్రిలోకేశ్వర్ శుక్రవారం హర్యానా గవర్నర్ బండారు దత్తత్రేయను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం పుష్పగుచ్ఛం ఇచ్చి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. గతంలో కేంద్రమంత్రిగా దత్తత్రేయ ఉన్న రోజుల్లో త్రిలోకేశ్వర్ పలుమార్లు దత్తత్రేయను కలిసేవారు ఈ నేపథ్యంలో అదే సన్నిహిత్యంతో నేడు గవర్నర్‌ను కలిసినట్లు త్రిలోకేశ్వర్ పేర్కొన్నారు.

## గోవుల సంరక్షణకు కృషి చేయాలి



నెక్కొండ, జనవరి 20, ప్రభాతవార్త

గోవుల సంరక్షణకు పశువుల పెంపకం దారులు కృషి చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అద్యక్షులు మహేష్‌అగర్వాల్ అన్నారు. శుక్రవారం మంజు నాథ గోశాల ఆధ్వర్యంలో సూరిపల్లి మండలం నెకొనకడ పరిధిలో రైతులకు, తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా రైతులకు ఉచితంగా పది మంది రైతులకు 20, కోడెదూడలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కములేకర అరవింద్, దుర్గం రోజా, ఎదుకొండ రామ్, సర్పంచ్ గీతాభాస్కర్, గోశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలల సమస్యల పరిష్కారానికై అవగాహనా సదస్సు



నెక్కొండ, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని తోపనపల్లి గ్రామపంచాయతీ లో రెండు రోజుల పాటు బేస్ లైన్ సర్వే అనేక కార్యక్రమం చైల్డ్‌లైన్ వారి ఆధ్వర్యంలో బాలలకు ఉన్నటువంటి సమస్యలపై సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఎలాంటివి వాటికి ఎలాంటి పరిష్కార సైకర్యాలు కావాలి చదువుకో వడానికి ఎలాంటి మౌళిక సదుపాయాలు కావా లనే అంశంపైన రెండు రోజుల పాటు గ్రామం లోని పిల్లలకు, పెద్దలకు స్టేక్ హోల్డర్లకు విడి విడిగా గ్రూప్ మీటింగ్ కండక్ట్ చేసి వారి నుండి సమాచారం సేకరించడం జరిగిందని ముఖ్యంగా బాల్యవివాహాలు బాలకార్మికులు, డ్రాపు అవుట్, ఎలెమెంట్, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సెక్సువల్ అబ్యూస్, పౌష్టిక ఆహార లోపం, మిస్సింగ్ విషయాలలో వారి నుండి సమాచారం సేకరించడం జరిగిందని చైల్డ్‌లైన్ మండల కోఆర్డినేటర్ రమేష్ తెలిపారు. అదే విధంగా ఆయా విభాగాలు అందించి సేవలు ఎలా ఉన్నా యని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ టీమ్ మెంబర్ మమత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, ఉపాధ్యా యులు రవీందర్‌రావు, విశ్వజ్యోతి, పబ్లిక్ స్కూల్ కరస్పాండంట్ మురళి, అంగన్వాడీ టీచర్లు సరోజన, ఆశ వర్కర్ మాధవి, మమతా, ఆయమ్మ నర్సమ్మ, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ

### బాలుడితో సహా ముగ్గురికి గాయాలు



గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని అయో ధ్యాపురం సమీపంలో శుక్రవారం ఉదయం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఒక బాలుడితో సహా ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరు –అయోధ్యాపురం గ్రామాల మధ్య నెక్కొండ రహదారిపై ఈ సంఘటన జరిగింది. గూడూరు వైపు నుండి వెళుతున్న ఒక ద్విచక్రవాహనం, అయోధ్యాపురం వైపు నుండి వస్తున్న మరో ద్విచక్రవాహనం పిఎసిఎస్ గిద్దంగి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో వాటిపై ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలైనట్లు చూసిన వారు తెలిపారు. మండలం లోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన మంగు అతని కుమారుడు శ్రీకాంత్, మట్టిమిట్ట శివారు తోటదగ్గుతండాకు చెందిన రవిలు గాయపడిన వారిలో ఉన్నట్లు తెలిపారు. ఆ మార్గంలో వెళ్లేవారే వీరిని వెంటనే గూడూరు సిహెచ్‌సికి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించినట్లు తెలిసింది.

## వాహనాలు తనిఖీచేసిన ఎస్ఐ



చిల్పూర్, జనవరి20 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం చిన్న పెండ్యాలలో వాహనాలను ఎస్ఐ వినయ్‌కుమార్, పోలీసు సిబ్బం దితో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ వాహనాలకు పేపర్లు, లైసెన్స్ లు లేకపోతే వాహనాలకు ఫైన్‌లు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీలలో పోలీసు సిబ్బంది మహేందర్, ఇంద్రచారి, ఉపేందర్ ఉన్నారు.

## బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ఎస్సీసెల్ కోఆర్డినేటర్ల నియామకం

లింగాలఘణపురం, జనవరి20 ప్రభాతవార్త :

తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్లను శుక్రవారం (జనగామ జిల్లా పరిధిలో) నియమించారు. ఎస్సీ సెల్ కోఆర్డినేటర్లుగా నియామకమైన వారిలో కనకం రమేష్, గద్దమీది వెంకటస్వామి, తాటికాయల బాబు, నల్లమైసయ్య, కొడిదేటి శంకర్, అంతగళ్ల రాంచందర్, రెడపంగి సైదులును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియమించడం జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాధిత కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం తమవంతు సహకారం అందించారు. గ్రామ శివారు హర్యానాయక్‌తండా చెందిన లావుడ్య దేవ్‌సింగ్ పురిగుడిసె ఇటీవలే అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారు. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా రూపాయలు ఐదు వేలు అందించారు. అలాగే భూక్య సురేష్‌నాయక్ 50 కిలోల బియ్యంతో పాటు బట్టలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రమాదంలో బాధిత కుటుంబం సర్వ కోల్పోయారన్నారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, సర్పంచ్ తూటి పావని రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, బోనగిరి సారయ్య, బాదావత్ పెద్దవీరు బాలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, లావుడ్య వెంకన్న, ఆకుల అశోక్, తేజావత్ శివ, కరెడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగుతో పాటు ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలి



చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త

సిబ్బంది కంటి వెలుగుకే పరిమితం కాకుండా ఇతర ఆరోగ్య కార్యక్రమాలను సైతం నిరంతరాయంగా కొనసాగిస్తూ విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటివెలుగు వైద్య శిబిరాలను శుక్రవారం సందర్శించారు. కేంద్రం నిర్వాహణ ఎలా కొనసాగిస్తున్నారో తెలుసుకున్నారు. అలాగే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగును పూర్తి స్థాయిలో కొనసాగేలా చూడాలన్నారు. సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. వీటితో పాటే రోజు వారి ఇతర ఆరోగ్య కార్యక్రమాలు సైతం నిరంతరాయంగా కొనసాగించాలన్నారు. సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ జిల్లాలోనే ముందు స్థానంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆప్తాలమిక్ అధికారి ప్రసాద్, స్థానిక వైద్యాధికారులు సరోజ, సుమన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి



నెక్కొండ, జనవరి 20, ప్రభాతవార్త

అలకానిపేటలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆకస్మి కంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకట రమణ, ఆప్తలమిక్ అధికారి ప్రసాద్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేలా చూడాలని సూచించారు. వీటితో పాటు ఆరోగ్య కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అరుణ్‌కుమార్, కంటివెలుగు వైద్యులు జైపాల్‌రెడ్డి, సూపర్‌వైజర్లు రాజు, మనోజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

# కమ్యూనిస్టులు టిఆర్ఎస్‌తో జతకట్టడం సిగ్గుచేటు

<u>పరకాల, జనవరి 20, ప్రభాతవార్త</u>

బూర్జువ, భూస్వామ్య పెట్టుబడిదారి మతోన్మాధ విధానాలతో పెరిగిపోతున్న అసమానతలను వర్గ సామాజిక ఐక్య పోరాటాలే ఏకైక ప్రత్నామ్నాయమని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి రవి అన్నారు. వామపక్ష సామాజిక కమ్యూనిస్టుల ఐక్యతకు పూనుకోవాల్సిన సిపిఎం సిపిఐ పార్టీలు కేసిఆర్‌తో జట్టుకట్టే ఎర్ర జెండాలకు తలవంపు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని స్వర్ణగార్డెన్‌లో యంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా ప్లీనరి సమావేశం మాస్ సావిత్రి తక్కళ్లపెల్లి బాబురావు అధ్యఓతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రవి మాట్లాడుతూ ఎన్నో ఆశలు ఆశయాలు ఆకాంక్షలతో పోరాడి



సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నరేంద్రమోడీ మతోన్మాద విధానాలతో పాలన సాగిస్తూ పేద మధ్య తరగతి ప్రజానీకంపై తినలేని భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులపై రైతులు కల్పిస్తూ సంపదను దోచిపెడుతూ ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తూ రాజకీయ పంపాను గడుపుతున్నారన్నారు. గత ఎన్నికల్లో వచ్చిన హామీలను విస్మరిస్తూ కొత్త హామీలను ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవాల్సిన సీపీఎం, సిపిఐ పార్టీలు విస్మరించి అధికార పార్టీ టిఆర్ఎస్‌తో జట్టుకట్టడం సరైదని కాదన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ భ్యూరో సభ్యులు ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్టయ్య, సుధాకర్, సుకన్య, రమేష్, హంసారెడ్డి, నాగార్జున, రాజిరెడ్డి, రవీందర్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడిగా బొచ్చు మహేష్

<u>పరకాల, జనవరి 20, ప్రభాతవార్త</u>



ఎమార్పీఎస్ పట్టణ అధ్యక్షుడిగా బొచ్చు మహేష్‌మాదిగను నియమించినట్లు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్‌మాదిగ అనంతరం బొచ్చు మహేష్‌మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాభోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర నాయకత్వాల ఎలాంటి పిలుపునిచ్చిన నియమ నిబందనలతో క్రమశిక్షణ కలిగి ఉద్యమాలతో కొనసాగుతాయని తెలిపారు. తన నియమకానికి సహకరించిన మందకృష్ణమాదిగ, ఏకశంకర్ మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు. 28 సంవత్సరాలుగా ఎంఆర్పిఎస్ అలుపెరుగని పోరాటలతో ప్రజలకు అనేక ఉద్యమాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంక్షేమ పథకాలు గాని వికలాంగులు వృద్దులు, వితంతుల పెన్షన్లపై పోరాటాలు చేస్తూ ప్రతి ఒక్క కుటుంబానికి నేడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అండగా ఉండి ప్రజల పక్షాన ఉద్యమిస్తున్న ఎంఆర్‌పిఎస్ పోరాటంలో నేను భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందని ఒక నుండి శక్తివంచన లేకుండా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమంలో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

## ఈ బడ్జెట్‌లో మైనార్టీలకు రుణాలందేనా?

**- ఏళ్లు గడుస్తున్నా అర్హుల కందని వైనం**

<u>పరకాల- ప్రభాతవార్త</u>

నిరుద్యోగ మైనార్టీ యువత జీవనోపాధి కోసం రుణం అందజేయాలని దరఖాస్తులు పెట్టుకున్నారు. ఏండ్లు గడుస్తున్న వారికి ఇంతవరకు ఆ రుణాలు మంజూరు కాలేదు. పరకాల మండలానికి 125 మైనార్టీ అర్హులు దరఖాస్తు చేయాలని ప్రకటించడంతో కేవలం 75 మంది మాత్రమే అప్లే చేసుకున్నారు. ఒక్కొక్క అభ్యర్థి మూడు సెట్ల దరఖాస్తులు సమర్పించాలని నిబంధనల విధించడంతో ఆ నిరుద్యోగులు, నిరుపేదలు వందలాది రూపాయలు ఖర్చు భరించి దరఖాస్తు చేసుకున్నారు. సుమారు సుమారు మూడేళ్లు గడిచినా ఆ దరఖాస్తులకు మోక్షం లేకుండా పోయింది. కాగా పరకాల ప్రాంత మైనార్టీ వర్గీయులకు ఈ 8 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్కరికి కూడా పథకం కింద రుణ సహాయం అందలేదని ఆ వర్గీయులు విమర్శిస్తున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మైనార్టీల సంక్షేమం కోసం బడ్జెట్లో రూ.1728.70 కోట్లు కేటాయించడం గమనార్హం. కేటాయింపు సరేనని దాని అమలు ఎట్లా అనేది ఇంకా ప్రశ్నార్థకమేనని మైనార్టీ వర్గీయులు చెబుతున్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారు, అర్హులు మైనార్టీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటిదాకా మైనార్టీ బడ్జెట్ కేటాయించడం తప్ప అర్హులకు ఇప్పటిదాక ఆ పథకం ప్రతిఫలం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్మన్

<u>పరకాల, జనవరి 20, ప్రభాతవార్త</u>



మున్సిపల్ పరిధిలోని 7, 8వ వార్డులో కోటి నిధులతో సీసీ రోడ్ల పనులను మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి స్థానిక వార్డు కౌన్సిలర్‌తో కలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో పరకాల మున్సిపాలిటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రతి వార్డులో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజి పనుల వంటి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని చెప్పారు. ఇక ముందు కూడా మున్సిపాలిటి అభివృద్ధి కోసం ప్రతిక్షణం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ నల్లెల్ల జ్యోతి అనిల్‌కుమార్, 8వ వార్డు కౌన్సిలర్ అడప రాము, 18వ వార్డు కౌన్సిలర్ ఏకు రాజు, పరకాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు ఉడుత సుమన్‌యాదవ్, అడపా రఘుపతి, ఏడో వార్డు ఉపాధ్యక్షులు గుడిగంటి రవి, కార్యదర్శి అడప సుధాకర్, వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి**

<u>పరకాల జనవరి 20, ప్రభాతవార్త</u>



కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు ఒక వరం లాంటిదని పరకాల మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి అన్నారు. పట్టణంలోని యునాని ఆసుపత్రిలో కంటి వెలుగు కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రాల్లో చేపట్టని విధంగా తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగును ప్రారంభించిందని పేర్కొన్నారు. వంద రోజుల పాటు నిర్వహించే కంటి వెలుగును వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమస్య ఉన్న వారికి ఉచితంగానే పరీక్షలు, మందులు, కళ్లద్దాల పంపిణి చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు ప్రధానమైనదని తెలిపారు. అంధత్వం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కింది స్థాయి వరకు కంటి వెలుగును తీసుకెళ్ళుతున్నామని పేర్కొన్నారు. కళ్ల ఆపరేషన్ అవసరమున్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని వెల్లడించారు. వైద్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుధాన్యాల పంటల సాగుపై అవగాహన

<u>రాయపర్తి, జనవరి 20, ప్రభాతవార్త</u>

రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జిల్లా వ్యవసాయ శాఖ, జాతీయ ఆహార భద్రత మిషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023లో భాగంగా రైతులకు చిరు ధాన్యాల పంటల సాగుపై అవగామన కల్పించారు. రైతుబంధు మండల అధ్యఓఉడు ఆకుల సురేందర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలు జొన్నలు, కొర్రలు, రాగులు, సజ్జలు, అరికెలు, స్వాములుల సాగులో రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. చిరుధాన్యాల సాగుకు పెట్టుబడి ఖర్చు తక్కువగా ఉంది లాభాలు అధికంగా వస్తాయని తెలిపారు. చిరుధ్యాలు సాగు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్యం లేకుండా ఉంటుంది. చిరుధాన్యాలు ముందుగా జొన్నలు, కొర్రలు, స్వాములు అరికలు అండ్ కోరలు ఊదలు విరివిగా సాగు చేయవచ్చును ఇవి 70 నుండి 120 రోజుల మధ్య పంట కాలం ఉంటుంది. కావున త్వరగా రైతుకు చేతికి ఆదాయం వస్తుందని అన్నారు. పంటలనే భీము భూములలో పనికిరాని ఖాళీగా నెలలోపు కూడా సాగు చేసుకోవచ్చు అని అన్నారు. అనంతరం చిరుధాన్యాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రదర్శించారు. జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ గారే నర్సయ్య, ఫ్యాక్స్ చైర్మన్ కుందూరు కృషి విజ్ఞాన్ కేంద్రం మామునూర సైంటిస్టు రాజు, ఏరువాక వరంగల్ శాస్త్రవేత్త అనిల్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, జెడ్‌ఆర్ఎస్ఎస్ మెంబర్ సుదర్శన్‌రెడ్డి, మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షురాలు మమత, అభ్యదయ రైతులు బందెల బాలరాజు, బిల్లా సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

<u>రాయపర్తి, జనవరి 20, ప్రభాతవార్త</u>



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ఎంపిటిడివో జి.కిషన్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫన జిల్లా అధ్యక్షుడు గుమ్మడిపెల్లి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు బందుకు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముదురుకోల సతీష్‌కుమార్, మండల బాద్యులు సుధీర్, మచ్చ శ్రీనివాస్, కోడెం సురేందర్, సౌమిత్రి, పద్మావతి, లక్ష్మిన, ఫర్హాత్‌సుల్తానా, ఎంఆర్పీ యాకయ్య, టిఆర్ఎస్ నాయకులు ఎలామంచి శ్రీనివాస్‌రెడ్డి, లెతాకుల యాదవరెడ్డి, కుందూరు యాదగిరిరెడ్డి, సంది వంశీధర్‌రెడ్డి, గబ్బెట యాకయ్య పాల్గొన్నారు.

## గోఆధారిత వ్యవసాయం లాభదాయకం

**- గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్**

<u>రాయపర్తి, జనవరి 20, ప్రభాతవార్త</u>

గోఆధారిత వ్యవసాయం రైతులకు లాభదాయకమని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవి అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. మండలంలోని జింకురాంతండాలో శ్రీశ్రీబాలాజీ గోశాల మండలంలో పదిమంది నిరుపేద రైతులకు ఉచితంగా 20 లేగదూడలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక లాంటివాడని వారిని అండగా ప్రతి ఒక్కరు నిలబడాలని అన్నారు. రైతులు గోవులను పెంచడం వల్ల వాటి నుండి వచ్చే పేడ, మూత్రం,తో సంప్రదీయ పద్దతిలో పంటలు పండించి అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. రసాయనిక ఎరువులు, ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల రైతులకు ఉచితంగా కోడెదూడలు పంపిణి చేస్తున్నామని ఇంకా మీ బందువుల్లో గాని మీకు తెలిసిన రైతులకు గోవులు కావాలంటే మేము సహకరించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ప్రదర్శన రాష్ట్ర అధ్యక్షుడు గుడిపెల్లి రాజేశ్వర్‌రావు, తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సబ్యుడు కములేకర అరవింద్, సూపర్డెంట్ దుర్గం రాజా, గోరక్ష సమితి ఏదుకొండ రామ్, గ్రామ సర్పంచ్ సుందర్‌నాయక్, కార్యదర్శి రాజశేఖర్, గోశాల ప్రతినిదులు లావుడ్య రవీందర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# స్కాచ్ అర్డర్ ఆఫ్ మెరిట్‌లో రెండు అవార్డులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
నార్తర్న్ పవర్‌బ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్(టిఎస్ఎన్‌పిడిసిఎస్)కు స్కాచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ రెండు అవార్డులను ప్రకటించారు. ఈ అవార్డులను 88వ స్కాచ్ సదస్సు ఆన్‌లైన్ విడియో సమావేశంలో 1 ఐఆర్‌డీఏ జీపిఆర్ఎస్ ఎనెబెలేడ్ ఇంటిగ్రేటెడ్ స్పాట్ బిల్లింగ్ 2. డిస్ట్రిబ్యూటెడ్ సోలర్ ఎనర్జీ ఇన్ టిఎస్ఎన్‌పి డిసిఎల్ కేటగిరిలలో అవార్డులు వచ్చాయి. ఈ అవార్డులను సీయండి అన్నమనేని గోపాల్‌రావు శుక్రవారం ఆన్లైన్లో పాల్గొని స్కాచ్ వైస్ చైర్మన్ గురుశరద్‌జల్ అవార్డులను ప్రకటించారు. ఈ సందర్భంగా సియండి అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ ఐఆర్డీఏ ఎనెబెలేడ్ ఇంటిగ్రేటెడ్ స్పాట్ బిల్లింగ్ ప్రవేశపెట్టడం ద్వారా మీటర్ రీడింగ్లో తప్పిదాలు లేకుండా ఉంటాయి. రెవెన్యూలో ఖచ్చితత్వం ఉంటుందని, బిల్లింగ్‌కి సంబంధించిన తప్పిదాలు తగ్గుతాయని అన్నారు. వినియోగదారులు ఆన్లైన్ పేమెంట్ చేసుకునేలా ఈ బిల్లింగ్ ఉపయోగపడుతుంది. అలాగే 88.52శాతం ఐఆర్డీఏ మీటరింగ్ ద్వారా బిల్లింగ్ అందిస్తున్నామని, 37.86 లక్షల వినియోగదారులకు నెల వారి బిల్లింగ్ జీపిఆర్ఎస్ ఇంటిగ్రేటెడ్ స్పాట్ బిల్లింగ్ ద్వారా అందస్తున్నామని తెలిపారు. ఎస్ఎంఎస్ రూపకంగా వినియోగదారులకు సమాచారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ అవార్డులు రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉదన్నారు.



# డా.మల్లిక సారాబాయ్ నృత్యప్రదర్శనను విజయవంతం చేయాలి

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మభూషన్ అవార్డు గ్రహీత, భారతీయ సుప్రసిద్ద నాట్యకత్తే డా.మల్లిక సారాబాయ్ ద్వారా కూడా మైదానంలో నిర్వహిస్తున్న శాస్త్రీయ నృత్య ప్రదర్శనను విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ భాగర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాకతీయులు నడియాడని నేల ఘన చరిత్రలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కాకతీయుల వారసులుగా మనందరిపై ఉందని చీఫ్‌విప్ అన్నారు. ప్రభుత్వ సలహాదారు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ బాధ్యులు పాపారావు మాట్లాడుతూ ప్రముఖ శాస్త్రవేత్త విక్రమ్- మృణాళిని సారాబాయ్‌ల కూతురైన టువంటి డా.మల్లికసారాబాయ్ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించిందని ఇట్లాంటి మరో గొప్ప కార్యక్రమానికి ఓరుగల్లు వేదికవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు. నేటి సాయంత్రం హయగ్రీవచారి కూడా మైదనాంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో కూడా



చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, ఆదర్శలా కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, కల్పలత, సూపర్ బజార్ చైర్మన్ జనార్దన్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా తనిఖీని వంద శాతం పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అదికారి వికాస్‌రాజ్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
జాతీయ ఓటరు దినోత్సవం, ఓటరు కార్డు, జాబిత తదితర అంశాలపై శుక్రవారం జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం,



ఓటరుకార్డు, జాబిత తదితర అంశాలపై శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతి జిల్లాలో ఎన్నికల కమీషన్‌చే జారి చేసిన సాంగ్‌ను మైక్‌ల ద్వారా వినిపించిన అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని, 80 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లను నూతన ఓటర్లను సన్మానించుకోవాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర, పరకాల ఆర్డీవో రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయునికి ఆర్థికసహాయం



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త :
కరోనాతో ఇన్ఫెక్షన్ సోకి రెండు కాళ్లు కోల్పోయిన ప్రైవేటు ఉపాధ్యాయుడు రామచందర్‌కి ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్, కేయూ అధ్యాపకుడు డాక్టర్ తిరునహరి శేషు, జిల్లా చైర్మన్ దారబోయిన సతీష్ రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈసందర్బంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ పేదవాడైన రామచందర్ వైద్యంకోసం లక్ష రూపాయలు ఖర్చుచేసి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, దాతలు ముందుకు వచ్చి రామచందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో రామచందర్ కుటుంబాన్ని ఆదుకోవడానికి సహకరిస్తామని తెలియచేశారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 19మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త :
కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 19మంది విద్యార్థులు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, తెలిపారు. ఈ పరీక్షలలో ఆదిలాబాద్ జిల్లాలో పదిమంది, ఆసిఫాబాద్‌లో ముగ్గురు, కాగజ్‌నగర్‌లో ఒకరు, నిర్మల్‌లో ఒకరు, ఖమ్మంలో ఇద్దరు, వరంగల్‌లో ఒకరు, హన్మకొండలో ఒకరు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## మైసూర్‌లో జరిగే ఎన్ఎస్ఎస్ క్యాంపుకు కేయూ విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త :
కేయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకులు ఆచార్య ఈసం నారాయణ ఆధ్వర్యంలో మైసూర్‌లో జరిగే జాతీయ సమగ్ర క్యాంపుకు కేయూ నుంచి పదిమంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. కేయూ పరిధిలోని 50మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హాజరు కాగా, వారిలో వివిధ కళాశాలలకు చెందిన పదిమంది విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.సాంబశివరావు, డాక్టర్ ప్రవీణ్, ఇతర ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.




## విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం నూతన కమిటి ఎన్నిక

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘం లిమిటెడ్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ములుగు రోడ్డు హరిహర క్షేత్రం ప్రాంతంలోని ఆదర్శ విశ్వబ్రాహ్మణ సంక్షేమ భవన్ ట్రస్ట్‌లో శుక్రవారం సంఘం ఆరవ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు సిద్దోజు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా కోఆపరేటివ్ సొసైటీస్ విశ్రాంత అడిషనల్ రిజిస్ట్రార్ కలికోట నర్సింహాచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేయాలని సంఘ సభ్యులందరు సంఘానిదే అనే ఐక్య భానతో ముందుకు సాగాలనే తదితర విషయాలతో పాటు సంఘ అభివృద్ధికి పలు సూచనలు చేశారు. అధ్యక్షులు సిద్దోజు విద్యాసాగర్ మాట్లాడుతూ ఆర్థిక అవసరాలకు ఆసరాగా ఉండాలనే సదుద్దేశంతో 2017 సంవత్సరంలో ప్రారంభించిన పొదుపు సంఘం నేడు 70మంది సభ్యులతో ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## సునిల్‌నాయక్ కుటుంబాన్ని ఆదుకోని అక్రమ కేసులను ఎత్తివేయాలి

**- కేయూ జాక్ నేతలు**


ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



నిరుద్యోగ అమరుడైన బోడ సునిల్‌నాయక్ మృతికి కారణం అయిన ప్రభుత్వం తన కుటుంబానికి హామి ఇచ్చి మాట మార్చిన జిల్లా మంత్రులు పైగా విద్యార్థుల హక్కుల కోసం ఇచ్చి మాల మార్చిన జిల్లా మంత్రులు పైగా విద్యార్దుల హక్కుల కోసం మంత్రి దయాకర్ ఇళ్ల ముట్టడి చేస్తే 23 మంది మీద అక్రమంగా కేసు పెట్టి కోర్టుల చుట్టు తిప్పుతున్న ప్రభుత్వం ఇకనైనా నిరుద్యోగ అమరుడు బోడ సునిల్‌నాయక్‌కు కుటుంబాన్ని ఆదుకొని విద్యార్థి నిరుద్యోగుల హక్కుల కోసం పోరాటం చేసిన విద్యార్థి నాయకులు మీద అక్రమంగా పెట్టిన కేసులు కొట్టి వేయాలని లేదంటే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు ఇట్టబోయిన తిరుపతియాదవ్, కేయూ జాక్ చైర్మన్ మేడ రంజిత్‌కుమార్, టిజివిపి ఆరష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్, ఎబిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాషబోయిన సంతోష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల తేజ, డీఎంఎస్ఏ వరంగల్ జిల్లా ఇంచార్జి విద్యార్థి సంఘాల నేతలు కొండపాక రాకేశ్, శరత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



భద్రకాళి అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట హనుమకొండలో ప్రత్యేక కార్యక్రమం కోసం విచ్చేసిన ప్రభుత్వ సలహాదారులు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి పాపారావు, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు

**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**

బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వ విధానాలతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ళపెల్లి రవీందర్‌రావులు అన్నారు. శుక్రవారం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఏఐసిసి సభ్యులు మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో 8, 16, 23, 24వ డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల విధానాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక పెల్లు బికుతుందని దీనిని కాంగ్రెస్ పార్టీ సొమ్ము చేసుకునేల కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కష్టపడాలన్నారు. పార్టీ కమిటీల కష్టం పైనే పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉందని కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రానున్నాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ములుకల వినోద సాంబయ్య,



ఎలకంటి విజయ్‌కుమార్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, ఓబీసీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, ఓబీసీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాడెం నగేష్, గొర్రె నవీన్, ముత్యాల వీరస్వామి, వేల్పుల సాంబయ్య, దండెం రతన్‌కుమార్, మాదాసి రవి, బాణాల శ్రీనివాస్, దూడేల సాంబయ్య, పట్టణ యూత్ అధ్యక్షులు ములుకల మనీష్, ఓర్సు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**8వ డివిజన్ కమిటీ...**

అద్యక్షులుగా గిరగాని రమేష్, ఉపాధ్యక్షులుగా ముత్యం సూరయ్య, మాచర్ల మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా తక్కళ్లపెల్లి సతీష్‌రావు, కోశాధికారిగా సంగెపు కుమార్, సభ్యులుగా బండి మోహన్, ముత్యాల భద్రయ్య, ఇప్ప మొగిళి, ముత్యాల శ్రీనివాస్, ఎదరబోయిన శోభన్, ముఖ్య సలహాదారులుగా వెల్పులు సాంబయ్య, ముత్యాల వీరస్వామి, కంది అయిలయ్య, నాడెం నగేష్‌లను ఎన్నుకున్నారు.

**16వ డివిజన్ కమిటీ...**

అధ్యక్షులుగా గణిపాక రమేష్, ప్రధాన కార్యదర్శిగా కోడిపుంజుల శ్రీనివాస్, కోశాధికారిగా బానాల బాబు, ముఖ్య సలహాదారులుగా బానాల శ్రీనివాస్, వేముల సారంగం, దేవులపెల్లి వేణులను ఎన్నుకున్నారు.

**23వ డివిజన్ కమిటీ...**

అధ్యక్షులుగా పెద్దపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గడ్డం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా మడితపెల్లి సాగర్, సహాయ కార్యదర్శిగా గడ్డం రాజేష్, సభ్యులు జిట్ట విక్రమ్, పొన్నాల శంకర్, కుక్కముడి నాగరాజు, ముఖ్య సలహాదారులుగా మాదాసి రవి, దూడెల సాంబయ్య,

**24వ డివిజన్ కమిటీ....**

అధ్యక్షులుగా కోల చరణ్‌రాజ్, ముఖ్య సలహాదారులుగా నూనె పద్మ, గొర్రె నవీన్, దండెం రతన్‌కుమార్, కోల వెంకటేశ్వర్లు, బొమ్మగాని కుమారస్వామి, నల్ల శేఖర్, ఎండి హుస్సేన్‌లను ఎన్నుకున్నారు.




## రైతుల అభ్యున్నతి కోసం ప్రత్యేక పథకాలను రూపకల్పన

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల అభ్యున్నతి కోసం ప్రత్యేక పథకాలను రూపకల్పన చేయడం జరుగుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా సబ్సిడీ కరెంట్ మోటారు పథకం మంజూరు చేశారు.ఈ పథకం కేవలం నర్సంపేట నియోజకవర్గంలోనే అమలు చేయడం జరిగిందన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో సబ్సిడీపై విద్యుత్ మోటర్ల పంపిణీ,వరంగల్ జిల్లాలో ఈ పథకం కేవలం నర్సంపేట నియోజకవర్గంలో మాత్రమే అమలు చేయబడుతుంది.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు కోసం రూ.3.9 కోట్లు కేటాయించడ మైనది.విద్యుత్ మోటార్ పంప్ సెట్లు అర్హత గల రైతులకు 50 శాతం సబ్సిడీపై (గరిష్టంగా రూ.15000 మించకుండా) సరఫరా చేయబడు తాయి.ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర రైతులు కూడా ఈర్హులే.రైతులు మీ సేవ కేంద్రాల్లో పథకం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు మరియు సంబంధిత పత్రాలను ఉద్యాన అధికారులకు సమర్పించవలెను. దరఖాస్తు చేసిన రైతులకు తప్పనిసరిగా నీటి వనరు(బోరు లేదా బావి) కలిగి ఉండాలి.బిందు లేదా తుంపర సేద్యం కలిగిన రైతులకు పథకము అమలులో ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది.నీటి వనరులను ఉద్యాన అధికారి ద్వారా జియో ట్యాగింగ్ చేయబడుతుంది. గుర్తించిన లబ్ధిదారులను గ్రామ పంచాయతీ ద్వారా ఆమోదించబడి జిల్లా కమిటీ ద్వారా మంజూరు చేయబడుతుంది.సబ్సిడీ మోటార్ల రైతులకు సంబంధిత రైతు వేదికమరియు మండల కేంద్రము వద్ద కంపెనీ వారి ద్వారా మోటార్లు సరఫరా చేయబుడతాయి.కావున పై సబ్సిడీ కరెంట్ మోటర్లు, పైప్‌లైన్ యూనిట్లను నియోజకవర్గంలోని రైతులందరూ సద్వినియోగపరు చుకోవాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిఫ్లోర్‌లీడర్ స్వప్న

**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి సంబందించిన అన్నదమ్ములు ఒకే రోజు వ్యవదిలో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్వన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించి మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేసి 20వేల రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందజ శారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు తుమ్మనపల్లి రవి(40), తుమ్మనపల్లి జలేందం ర(37)లు మృతిచెందడం పట్ల గ్రామస్తులు కనీటి పర్యాంతం అయ్యారు. అన్నయ్య ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తనను పరామర్శి ంచడానికి వెళ్లిన తమ్ముడు జలేందర్ ప్రమాధ వశాత్తు ఎంజిఎం ఆసుపత్రిలోని మెట్లమీద నుంచి పడిపోవడంతో తలకు తీవ్రగాయామై అక్కడికక్కడే రెండు రోజుల క్రితం మృతిచెందారు. ఆ మృత్యువార్త మరిచిపోక ముందే మరుసటి రోజు అన్నయ్య రవి మృతు చెందడంతో ఒకే ఇంట్లోని సొంత అన్నదమ్ములు ఒక్క రోజు వ్యవధిలోనే మృతిచెందడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పరా మర్శించిన వారిలో పార్టీ నాయకులు ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పాలెపు రాజేశ్వర్‌రావుగౌడ్, క్లస్టర్ ఇంచార్జి శివాజి, స్థానిక సర్పంచ్ మేకల లక్ష్మి సాంబయ్య, ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్, స్థానికులు చేరాలు, అశోక్, రవి, ఆకుల సాంబరావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**శనిగరంలో....**

మండలంలోని శినగరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఐదవ వార్డు సభ్యురాలు పొన్నం సుగుణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించడంతో పాటు ప్రగాడ



సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట మండల నాయకులతో పాటు స్థానిక నాయకులు ప్రతాప్‌సింగ్, ఊట్కూరి అశోక్, కృష్ణ, డేగల కృష్ణ, మైలగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన ఆవునూరి మదు ఇటీవల ప్రమాధవశాత్వు విద్యుత్ స్థంబం నుండి పడి చికిత్స పొందుతూ మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని సైతం వారు పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

## అందత్వాన్ని నివారించాలి

**దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త**



అందత్వాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. అనంతరం 150మందికి కంటి పరీక్షలు నిర్వహించి కండ్ల జోడును ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగును నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కండ్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. నేత్రదానం చేయడం చాలాగొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు డాక్టర్ వనమాల, డాక్టర్ పవన్‌కుమార్, హెచ్ఇవో సాంబయ్య, హెచ్‌వి మేరి, సూపర్‌వైజర్ రవీందర్, స్టాఫ్ నర్సు సబిత, నరేష్, యూడిసి రవీందర్, ఆప్తాలమిక్ ప్రసన్నజ్యోతి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, సాయి, చాణిక్య, ఏఎన్ఎంలు సరస్వతి, రజిత, ఆశా కార్యకర్తలు సునిత, సరళ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతీయ జనతా రాష్ట్ర యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ పిలుపు మేరకు మరియు రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేటలోని అమరవీరుల స్తూపం దగ్గర పెండింగ్‌లో ఉన్న 5300 కోట్ల ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ దిష్టిబొమ్మను యువ మోర్చా ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో మర్చిపోలేని విద్యార్థి త్యాగాలు స్వరాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనతో సతమతమవుతున్న విద్యార్థి జీవితాలు,కార్పొరేట్ విద్య సంస్థలు కాలేజీ యాజమాన్యం స్టూడెంట్స్ పై ఫీజుల ఒత్తిడి తేవడం భారంగా మారిందని పేద విద్యార్థులకు శాపంగా మారిన ఉపకార ఆత్మహత్యలు పాల్పడుతున్నారని అన్నారు.వరంగల్ జిల్లా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీస్ మాట్లాడుతూ 18 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ కల్వకుంట్ల కుటుంబం వెంటనే గద్దె దించాలని డిమాండ్ చేశారు. అసమర్థ పాలనలో అసమర్థ విద్యాశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి దీనికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు బాల్నె జగన్, బిజెవైఎం అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, పట్టణ బిజెవైఎం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్‌సింగ్, కక్కెర్ల శివమణి, కోల హేమంత్‌గౌడ్, భవాని శంకర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు

**చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త**



ముగ్గురు వాహనదారులపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. వరంగల్ సిపి ఆదేశాల మేరకు శుక్రవారం వాహనాల తనిఖి చేశామన్నారు. వామనాలకు ఎలాంటి గుర్తింపు, ముందు, వెనుక వైపు నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్నాయన్నారు. అలాంటి మూడు ద్విచక్ర వాహనాలను గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇలానే నియమ నిబంధనలు పటించని వారిపై చర్యలు తప్పవన్నారు.

# కేసీఆర్‌ది దొంగల పాలన ..!

**-చెట్టు పేరు చెప్పి కాయలమ్ముతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం -కేంద్ర నిధులను దోపిడీ చేయడమే వీళ్ళ పని -పట్టణాల్లో అధికారులు .. పల్లెల్లో సమస్యలు -గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే .. -మేడారం ఏరియాలో పర్యటించిన బిజేపీ నాయకులు -నార్లాపురం ఏరియాలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం -రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ**



**తాడ్వాయి, ప్రభాతవార్త :**
కేసీఆర్ దొంగల పాలన చేస్తున్నాడని బిజేపీ పార్టీ ధ్వజమెత్తింది. తాడ్వాయి మండలంలోని మేడారం పరిసర గ్రామాలలో పర్యటించారు. బిజేవైఎం మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నార్లాపురంలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ మాట్లాడుతూ .. రాష్ట్రంలో దొంగల పాలన నడుస్తుందని, ప్రజలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి మంచి పరిపాలన అందిస్తున్న బిజేపీ పార్టీకి పట్టం కట్టాలని అన్నారు. నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి పథకాలను గ్రామగ్రామాలలో బిజేపీ గిరిజన మోర్చా, కిసాన్ మోర్చా, బిజేవైఎం, కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. ములుగు జిల్లాలోని 9 మండలాల్లో బిజేపీ బలోపేతం అవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో కేసిఆర్‌కు తప్పకుండా ప్రజలు గుణపాఠం చెపుతారని అన్నారు. చెట్టు పేరు చెప్పి కేసిఆర్ ప్రభుత్వం కాయలమ్ముకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర, ప్రభుత్వం విడుదల చేసిన నిధులను దోపిడీ చేయడమే వీళ్ల పనిగా చేస్తున్నారని, ప్రజాసమస్యలను గాలికి వదిలేశారని, అధికారులు మాత్రం గ్రామాలకు వెళ్ళకుండా పట్టణాలకే పరిమితం అయ్యారని అన్నారు. గ్రామాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు బిజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చినట్లు అయితే మంచిపరిపాలన అందిస్తారని అన్నారు. పడిగాపురం, వెంగళాపురం, నార్లాపురం, ఏరియాలలోని యువకులు బిజేపీ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరి నరేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు చందా మహేష్, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంతరెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఈక జగ్గారావు, జిల్లా నాయకులు సయ్యద్‌నాగుల్‌మీరా, మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి లక్ష్మణ్, యువమోర్చా మండల అధ్యక్షుడు జీడి ప్రశాంత్, నాయకులు మాదర్ శ్రీకాంత్, గుప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలి



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త**
ఎంఆర్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్ మాదిగ అధ్యక్షతన మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డికి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లులకు చట్ట బద్దత కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, ఎంఎస్పీ జిల్లా కోఆర్డీనేటర్ ఇరుగు పైడి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో యువత విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు జన్ను రవి, దండోరా జాతీయ నాయకుడు నెమలి నర్సయ్య, ములుగు నియోజకవర్గ ఇంచార్జీ వావిలాల స్వామి, సీనియర్ నాయకులు మడపెల్లి శ్యాంబాబు, వాసంపెల్లి చైతన్య, మండల నాయకులు కనకం దాసు, కొడారి సాంబయ్య, దేవేందర్, తోకల సుదర్శన్, ఇటికాల రవిందర్, ఎనగందుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**-170 చట్టాన్ని పతిష్టంగా అమలుపరచాలి**

**-ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మీడియం బాబురావు**



**వాజేడు ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం వెంటనే పోడు భూములకు పట్టాలివ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వాజేడు మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం టీఏజీఎస్ వాజేడు మండలం మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఆదివాసుల చట్టాలను హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరుతో ఆదివాసుల అస్తిత్వం మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని అన్నారు. దశాబ్దాల కాలం నుండి ఉన్న పోడు భూమి సమస్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడితే పట్టాలు ఇస్తానని నమ్మ బలికి నేటికి పోడుగు చట్టాలు ఇవ్వకుండా ఆదివాసులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. వెంటనే సాగులో ఉన్న పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాజేడు మండలంలో గత ప్రభుత్వాలు శంకుస్థాపన చేసి నేటికీ ప్రారంభానికి నోచుకోక నిలిచిపోయిన మోడీ కుంట వాగు ప్రాజెక్టు పనులను వెంటనే చేపట్టి మండలంలో నీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం, ములుగు జిల్లాల నుండి వాజేడు మండల కేంద్రానికి మండల కేంద్రం నుండి టేకులగూడెం వరకు ప్రయాణికుల కొరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ యాజమాన్యాని కోరారు. ఏజెన్సీలో చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న రాజ్యాంగ ఉల్లంఘన చర్యలకు వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజలంతా సంగటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసులంతా సంఘటితంగా పోరాటాల ద్వారా ఏజెన్సీ చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సర్యం కోటేశ్వరరావు, ములుగు జిల్లా కార్యదర్శి దబ్బకట్ల లక్ష్మయ్య, మండలం నాయకులు దామోదర్, కృష్ణబాబు, సౌమ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దాతకు సన్మానం



**కాటారం, జనవరి 20, ప్రభాతవార్త**
కాటారం మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ పునర్నిర్మాణ కమిటికి పసుల లచ్చయ్య, లచ్చమ్మ జ్ఞాపకార్థం పసుల బక్కవ్వ రూ21116లను విరాళంగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు విరాళం అందజేసిన దాతను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టే శ్రీహరి, జక్కు మొగిలి, పసుల రాంచ ందర్, తోట వెంకటస్వామి, కొట్టే జనార్ధన్, నర్సింహులు, అడువాల సమ్మయ్య, పసుల రాజు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య**



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త**
ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తంగేళ్ల స్టేడియంలో ఉద్యోగులకు, పాత్రికేయులకు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు విధులలో నిమగ్నమై మానసిక ప్రశాంతతను కోల్పోయిన సమయంలో క్రికెట్ పోటీలు ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఉద్యోగులు ఆటల పోటీల్లో పాల్గొని ప్రతిభను నిరూపించుకోవాలని తెలిపారు. క్రికెట్ లీగ్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జట్లు, పోలీస్‌శాఖ, అటవీశాఖ, మెడికల్ శాఖ, పంచాయితీ రాజ్ శాఖ, కలెక్టరేట్, రెవెన్యూ శాఖ జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. శనివారం ఫైనల్ పోటీలు ఉంటాయని అన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ టీంలో క్రికెట్ ఆడి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయ భాస్కర్, డీపీఆర్వో రఫీక్, రాజు, ప్రకాశ్, విశ్వప్రసాద్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మాడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

**ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్**



**వెంకటాపూర్, జనవరి 20, ప్రభాతవార్త :**
తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకో వాలని జవహర్ నగర్ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్ తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను వెంటనే ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. జవహర్ నగర్ ఆదర్శ పాఠశా లలో 6 వ తరగతి లో 100 సీట్లు, 7 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అర్హు లైన విద్యార్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ హెచ్‌టిటిపి// టిఈఎల్ఎఎన్ జిఎఎన్ఎఎంఎస్. సిజిజి. జిఓవి. ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని కోరడం జరిగింది. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 15 చివరి తేదని ఆయన తెలిపారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



**వెంకటాపూర్, జనవరి 20, ప్రభాతవార్త**
వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన గడ్డమీది నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి, గడ్డమీది నర్సయ్య చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. అనంతరం యాభై కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించి తన సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

# కంటివెలుగు క్యాంపును ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్



లింగాలఘణపురం, ప్రభాతవార్త : లింగాలఘణపురం మండలం, నెల్లుట్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరానికి పరీక్షల నిమిత్తం వచ్చిన వారి వైద్యపరీక్షల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బెనిఫిషర్స్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని, పరీక్షలకు అవసరమైన అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, మందులు, గ్లాస్‌లు వెంటనే అందించాలని, శిబిరంకు వచ్చేవారికి తాగునీరు, కుర్చీలు సమకూర్చాలన్నారు. తనిఖీలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి కెఆర్.లత, కంటివెలుగు లైజన్ ఆఫీసర్ రోజారాణి, డాక్టర్ కరుణాకర్‌రాజు, తహసీల్దార్ అంజయ్య, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నారు.

# కంటి పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



**కురవి, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కందికొండ గ్రామంలోని గ్రామ పంచాయితీ భవనంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమం అమలుతీరును స్వయంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు కంటి పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. సిబ్బంది స్థానికంగా ఉండేందుకు కావలసిన భోజన వసతి సదుపాయాలను సమకూరుస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపవైద్యాధికారి ఉమా గౌరి, ఎంపీడీవో సరస్వతి, తహశీల్దారు ఇమ్మాన్యుయల్, ప్రజాప్రతినిధులు,వైద్యులు,వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం కంటి వెలుగు

## ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**జఫర్‌గడ్, జనవరి20 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. జఫర్‌గడ్ మండలంలోని కూనూరు గ్రామంలో రెండవ విడత కంటివెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటివెలుగు కార్యక్రమాన్ని తీసుకరావడం జరిగిందని తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంతపెద్ద కంటిపరీక్షల కార్యక్రమాన్ని ఇప్పటివరకు నిర్వహించలేదని, కేవలం ఒక తెలంగాణలోనే కంటివెలుగు కార్యక్రమం ద్వారా ఒకపెద్ద కంటి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరుకూడా రెండోవిడత కంటివెలుగు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్‌చైర్మన్ రాజు, గ్రామ సర్పంచ్ కుమార్, వైస్ ఎంపీపీ కనకయ్య, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, అధికార ప్రతినిధి ఎడ్లరాజు, రడపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# గణతంత్ర దినోత్సవ నిర్వహణపై సమీక్ష సమావేశం

## గణతంత్ర దినోత్సవంకోసం ఘనంగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ధర్మకంచలోని స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఉత్సవాలు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు కార్యక్రమాలపై ట్యాబ్లోస్ నిర్వహించాలని సాంస్కృతిక కార్యక్రమాలు డిపార్ట్‌మెంట్ల స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఉత్తమ ఉద్యోగులను గుర్తించి అవార్డుల కోసం ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. జనగామ జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచేలా పకడ్బందీగా గణతంత్ర ఉత్సవాలు నిర్వహణకు అందరు కలిసి పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, సీపీవో ఇస్మాయిల్, డీపీవో వసంత, డీఎల్‌వో వినోద్‌కుమార్, ఎంపీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్, అన్నిశాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# పిహెచ్‌సిని సందర్శించిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి



**ఐనవోలు,ప్రభాతవార్త** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి శుక్రవారం సందర్శించి పరిశీలించారు.అనంతరం గ్రామ పంచాయితీ ఆవరణంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమ ఏరా ్వట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిబిరాలలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అవసరమైన వారికి నేత్ర పరీక్షలు నిర్వహి ంచి మందులు,కంటి అద్దాలు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం పున్నేలు గ్రామ జడ్పీహెచ్‌ఎస్, ఎంపిహెచ్‌ఎస్ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రావు, తహశీల్దార్ రాజేష్, మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, సర్పంచ్‌లు జన్ను కుమారస్వామి, కత్తి దేవేందర్ పాల్గొన్నారు.

# దేశ్ కి నేత కేసీఆర్

## ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**బచ్చన్నపేట, జనవరి20 ప్రభాతవార్త :** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి దేశ్ కి నేత మన సీఎం కేసీఆర్ అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆలింపూర్ గ్రామంలో రెండోవిడత నిర్వహించే కంటివెలుగు శిబిరాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిపరీక్షలు చేయించుకోవడానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకవచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంటివెలుగు శిబిరానికి పరీక్షల నిమిత్తం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కంటివెలుగు ద్వారా చూపు తక్కువగా ఉన్న ప్రతీ ఒక్కరికి మంచిగా కనిపించేలా వైద్యబృందం ఉచితంగా కంటిపరీక్షలు చేయనుందన్నారు. ప్రతీ ఒక్కరు చెక్‌చేసుకుని కావల్సిన దగ్గర చూపు దూరం చూపు సంబంధించిన కళ్లజోడులను ఉచితంగా పొందాలన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొడిగెం చంద్రారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అనిల్‌రాజ్, రేవతి, కారోబార్‌లు, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న పోలీసులు

## భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే

## సీపీఐ జిల్లా కార్యదర్శి బుస్స రవీందర్

**కాశిబుగ్గ, జనవరి 20, ప్రభాతవార్త** గ్రేటర్ వరంగల్ మహానగర శివారు ప్రాంతాల్లో ఉన్న సర్వే నెం. 373, 374, 375, 376, 378 ప్రభుత్వ భూములలో సీపీఐ ఆధ్వర్యంలో పేద ప్రజలు గుడిసెలు వేసుకోగా పోలీసులు గుడిసె వాసులను చెల్లాచెదురు చేయడాన్ని నిరసిస్తూ గోపాలస్వామి గుడి సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుస్స రవీందర్ మాట్లాడుతూ పోలీసులు అతి ఉత్సాహంతో పేద ప్రజలపై జులుం చూపెడుతూ పేద ప్రజలను భయబ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్యలఅని పేద ప్రజలు గుడిసెలు వేసుకుంటే వారిపై కేసులు పెట్టే ఈ పోలీసులు ప్రైవేట్ భూ కబ్జాదారులు ఇదే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముతుంటే చోద్యం



చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూశాఖ వారు కబ్జాదారులకు కొమ్ము కాస్తు ప్రభుత్వ భూమిని కబ్జా దారులకు దారాదత్తం చేసే విధంగా చర్యలు ఉంటున్నాయని ప్రభుత్వ భూములను కాపాడుకునే బాధ్యత ఇక ప్రజలదేనని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ భూములను గుర్తించి నిల్వ నీడలేని పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి పక్కా గృహాలను కట్టించాలని, ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లనుత్వరితగతిన మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పేద ప్రజలు ఏకమై మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు సంద్ర కుమార్ పరికిరాల రమేష్ బుజుగండ్ల రమేష్ వరంగల్ మండల నాయకులు షబానా ఎండీ అంజద్ మార్కండేయ ప్రసాద్ స్వప్న పద్మశారద తదితరులు పాల్గొన్నారు.

# 22న తెలంగాణ రాష్ట్ర తానా 8వ వార్షిక సదస్సు 2023

## ఆహ్వాన పత్రికను విడుదల చేసిన డాక్టర్ రాకేష్ వద్దిరాజు

## పాల్గొననున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్, ఎమ్మెల్సీలు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ఎంజీఎం పరిధిలో గల ఐఎంఏ హాల్లో వరంగల్ శాఖ ఐఎంఏ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రాకేష్ వద్దిరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి ప్రవీణ్ కుమార్, కోఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాకేష్ రెడ్డి, ఆర్గనైజింగ్ ట్రెజరర్ డాక్టర్ ఎం. దిలీప్ కుమార్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రాకేష్ వద్దిరాజు మాట్లాడుతూ తెలంగాణ హాస్పటల్స్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ తానా 8వ రాష్ట్ర వార్షిక సదస్సుకు ఏర్పాట్లు ఈ నెల 22 ఆదివారం వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఐశ్వర్య గార్డెన్స్ ములుగురోడ్డు నందు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ సదస్సులో మెరుగైన సేవలు అందించడం ప్రజలకు తక్కువ ధరలోనాణ్యమైన వైద్యం అలాగే చిన్న ప్రైవేట్ హాస్పటల్స్‌ను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లడం అన్నీ ప్రైవేటు ఆస్పత్రుల సమస్యలు క్లీనికల్ ఎస్టాబిలిష్‌మెంట్ సినారియో ఫైర్ సేఫ్టీ రూములు, పిసిబి, ట్రేడ్ లైసెన్స్ టాక్స్ ఆరోగ్య శ్రీ ఇతర ప్రభుత్వ భీమాలు, పీసీ అండ్ పీఎన్‌డిటి చట్టం, ఎన్ఎబిహెచ్ అక్రిడేషన్ సీఎం ఈ నుంచి ఒక మంచి ప్యానెల్ పై చర్చతో పాటు పలు ముఖ్యమైన అంశాలను చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వం విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ముఖ్య అతిథులుగా నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, సురభివాణి దేవి, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, ఆరూరి రమేష్, తాటికొండ రాజయ్య, ఒడితెల సతీష్, ఐఎంఏ జాతీయ రాష్ట్ర ప్రతినిధులు వీసీ కరుణాకర్ రెడ్డి, డీఎంఈ రమేష్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ టీఎస్ జి. శ్రీనివాసరావు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు బీఎన్‌రావు, ఐఎంఏ టీఎస్ ప్రెసిడెంట్ ఎలక్ట్రిక్ డాక్టర్ కాళీప్రసాద్ రావు, వీరితోపాటు జిల్లాల డీఎంహెచ్ఓలు, సూపరింటెండెంట్లు, తెలంగాణలోని అన్ని ప్రాంతాల నుంచి 3 వేలకు పైగా ఆస్పత్రులను ఈ సదస్సుకు ఆహ్వానించడం జరిగిందన్నారు.




# అందరి చూపు భారతీయ కమ్యూనిష్టు పార్టీల వైపు

## కేంద్ర కమిటి సభ్యులు జి.నాగయ్య

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 20:**

వరంగల్ జిల్లా రామ సుంధరయ్య భవన్‌లో నలిగంటి రత్నమాల అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం జిల్లా కమిటి సమావేశానికి ముఖ్య అతిదిగా కేంద్ర కమిటి సభ్యులు జి.నాగయ్య పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో అయినా పేదల పక్షాన నిలబడి పోరాటం చేసేది ఒక సిపిఎం పార్టీయేనని అన్నారు. ఇతర పార్టీలు భూర్జువ పార్టీలకు కొమ్ము కాస్తున్నాయని ఐశ్వర్యానికి ఆస్థులు సంపాదించుకోడానికి అలవాటు పడ్డారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రావడానికి ప్రజలకు మభ్యపెడుతూ అనేక వాగ్దానాలు చేసి అదికారంలోకి వచ్చాక వాగ్దానాలను మరిచారని అన్నారు. గ్యాస్, పెట్రోల్, నూనె దినసరి వస్తువుల ధరలు, మధ్యం ధరలు విపరీతంగా పెంచి పేదలను దోచుకుంటున్నారని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వాలు ఇండ్లు




నిర్మించి ఇవ్వాలని లేని పక్షంలో ప్రజల తరుపున పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు జగదీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, సింగారపు బాబు, సమ్మన్న, మాలోతు సాగర్, ఆరూరి కుమార్, ఎండి బషీర్, యాదగిరి, శ్రీధర్, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మార్కండేయ మహర్షి జయంతి శోభ యాత్ర సమావేశం



**పోచమ్మమైదాన్, జనవరి 20, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవన్‌లో ఈ నెల 24 మంగళవారం జరగన్ను పద్మశాలిల కుల దైవం శ్రీ మార్కండేయ మహర్షి జయంతి శోభ యాత్ర కోసం సన్నాహక సమావేశం చిప్ప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త రామ శ్రీనివాస్, పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా శోభాయాత్ర ఎక్కడి నుంచి ఎక్కడి వరకు కొనసాగించాలి, వాహనాలు చేనేత మగ్గం, మార్కండేయ మహర్షి రథం, ప్రచార, భోజన కమిటీలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. పల్లకి సేవ కాశీబుగ్గ మార్కండేయ స్వామి గుడి నుంచి కాజీపేత వరకు శోభయాత్ర నిర్వహించాలని అందరి అభిప్రాయం మేరకు నిర్ణయించారు. ఇందులో భాగంగా పద్మశాలి చేనేత సంఘాలు వ్యాపార సంఘాలు, డాక్టర్స్ అసోసియేషన్, లాయర్స్ అసోసియేషన్, పోపా పద్మశాలి పరపతి సంఘాలు, పద్మశాలి స్కూల్స్, కాలేజీలు పద్మ బ్రాహ్మణ పురోహితుల అందరూ పాల్గొనుటకు కార్యాచరణ రూపొందించడంతో పాటు వరంగల్ జిల్లాల్లో కనీ విని ఎరుగని రీతిలో కార్యక్రమ నిర్వాహణ చేయుటకు అందరూ సహకరిస్తూ బాధ్యతలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, బాల్నే శరత్, బాసాని చంద్ర ప్రకాష్, బేతి అశోక్, మంతెన రమేష్, డాక్టర్ కూరపాటి రమేష్, అడ్వకేట్ దుస్సా జనార్ధన్, వలుస సుధీర్, శామంతుల శ్రీనివాస్ గోరంట్ల రాజు, చంద మల్లయ్య, యెలగం శ్రీనివాస్, కూరపాటి సంపత్, మంత్రి లింగమూర్తి, జానకి రాములు, బూర రమేష్,ఎలుగం పెద్ద భద్రయ్య, సాంబయ్య ఆడెపు వెంకటేష్, గజ్జెల ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.



# ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు

**హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 20:**

గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ పరిదిలోని వంగపహాడ్ గ్రామంలో వివిద పార్టీలకు చెందిన సమారు 50మంది కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్ సమక్షంలో చేరారు. ఈ సంధర్భంగా అందరిని పార్టీ కుండువా కప్పి సాదారనంగా ఆహ్వానించి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో పాత కొత్త తేడా నేకుండా సమన్యాయం ఉంటుందని అందరిని కలుపుకుని పార్టీ అభివృద్ధికి పాల్పడాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో వినోద్, ప్రేమ్ కుమార్, కిరణ్, ఉమా మహేష్, నగేశ్ నాయకులతో పాలు తదితర కార్యకర్తలు ఉన్నారు,

# క్రికెట్ టోర్నమెంట్ మైధానాన్ని పరిశీలించిన అరూరి విశాల్

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 20:**

బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆదేశాల మేరకు అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26న జరగబోయే నియోజక వర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కోసం కడిపికొండలోని ఆట స్థలాన్ని అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ సెక్రెటరి వర్ధన్నపేట సోషల్ మీడియా కన్వీనర్ అరూరి విశాల్ పరిశీలించారు. అనంతరం టోర్నమెంట్‌కు సంబందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించి మైదాన తయారును సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలో దుర్గా పిఎసిఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, ఎజిఎఫ్ సిఈవో కొయ్యడ రాజు, ఎజిఎఫ్ సభ్యులు కాట్రోజు రాజు యాదవ్, కాజీపేట రైతుబంధు కోఆర్డినేటర్ కంకణాల సంపత్, మాజీకార్పోరేటర్ బస్కే కృష్ణ, యూత్ నాయకులు బొందుగుల వేణు, మెట్టు రామ లింగేశ్వర స్వామి, దేవస్థానం చైర్మన్ దువ్వ నవీణ్, డివిజన్ నాయకులు మారం ప్రసాద్, పోలెపాక బాస్కర్, ద్యాగల యెల్లేష్, జక్కుల బిక్షపతి, రాహుల్, వంశీ, 44వ డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ బొందుగుల శామ్ తదితరులు పాల్గొన్నారు.



# అన్యాక్రాంతం అయిన భూములను పేదలకు పంచాలి

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 20:**

మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో దాదాపు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతంకు గురి అయ్యిందని ఎన్ని సార్లు అధికారకుల దృష్టికి తీసుకు వెల్లినా పట్టించుకోవడం లేదని, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక వేళ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భూపోరాటాలు చేసి పేదలకు ఇప్పిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి, మండల కార్యదర్శి ఉట్కూరు రాములు, నిమ్మల మనోహర్, కర్రె వీరస్వామి, గొర్రె స్వప్న, నాగయ్య, నక్క వనమాల, గొర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

బీజేపి రాష్ట్ర నాయకులు, వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు శుక్రవారం నగరంలోని పలు కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. ఇందులో భాగంగా గ్రేటర్ వరంగల్‌లోని 27వ డివిజన్ అబ్బనికుంటకు చెందిన బూర కట్టమల్లు మాజీ కౌన్సిలర్ గుండెపోటుతో మృతి చెందడంతో వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 28వ డివిజన్‌లోని బీట్ బజార్‌కు చెందిన కోడూరి సరిత ఇటీవల విద్యుత్ ఘాతినికి గురై మృతి చెందడంతో విషయం తెలిసిన వెంటనే స్వయంగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి ముఖ్య నాయకులు లూథర్ మార్టిన్, ఆకారపు మోహన్, డాక్టర్ మదన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కంటివెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**రఘునాథపల్లి, జనవరి20 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని కోమల్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కంటివెలుగు పరీక్షా శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శుక్రవారం సందర్శించారు. అనంతరం సర్పంచ్ బొల్లపల్లి మంజుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య హాజరై మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజుకు 200మందికి పరీక్షలు నిర్వహించాలని ఆయన వైద్యులను కోరారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు కలిసికట్టుగా పనిచేసి కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కంటి వెలుగు పరీక్ష అనంతరం డాక్టర్ల సూచన మేరకు ఎమ్మెల్యే రాజయ్య కళ్లజోడు అందచేశారు. కార్యక్రమంలో జడీనపటీసీ బొల్లం అజయ్, తహసీల్దార్ ఎండి.అన్వర్, ఎంపీపీ మేకల వరలక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, వైద్యాధికారి మధుకర్‌యాదవ్, స్వాతి, ఎంపీడీవో హాషీం, మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, ముసిపట్ల విజయ్, మడ్లపల్లి సునీత, మమత, రమ్య,వెంకటస్వామి, తాటికొండ వెంకటేశ్ యాదవ్, దొనికెల రమాదేవి, మేకల మురళి,



దుబ్బాక హరీష్, నర్ర అశోక్, శివరాత్రి రాజుతోపాటు వర్కర్లు, వైద్యబృందం, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయం

**బచ్చన్నపేట, జనవరి20 ప్రభాతవార్త :**
ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద చూపించాలని కొన్నె సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కొన్నె గ్రామంలో మల్లారెడ్డి- నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పలురకాల వ్యాధులకు పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు అందచేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు కార్పోరేట్ తరహా వైద్యం అందించాలనే సత్సంకల్పంతో మల్లారెడ్డి ఆస్పత్రి యాజమాన్యం గ్రామాల్లో ఉచిత శబిరాలు పెట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, వార్డుసభ్యులు భరత్, దశరథ్, వైద్యుల బృందం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కుట్టుమిషన్ కేంద్రంను ప్రారంభించిన జడ్పీటీసీ

**దేవరుప్పుల, జనవరి20 ప్రభాతవార్త :**
మండలంలోని సింగరాజుపల్లి, కడవెండి, కోలుకొండ గ్రామాల్లో ఉచిత కుట్టుమిషన్ కార్యక్రమాన్ని జడ్పీటీసీ పల్లాభార్గవి సుందరాంరెడ్డి ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశ్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు 30రోజుల పాటు నిర్వహించే ఉచిత కుట్టుమిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ



పోషణకు మహిళలు ఆర్థికంగా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడి జి.రాంరెడ్డి, ఎంపీడీవో తాటి సురేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, వైస్ ఎంపీపీ గ్రామ కత్తుల విజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేష్‌రెడ్డి, సర్పంచ్‌లు గోపాల్‌దాస్, మల్లేశ్, పోతిరెడ్డి లీనారెడ్డి, ఎంపీటీసీ దుబ్బాక కవిత, రత్నాకర్, కోఆప్షన్ సభ్యులు ఎండి.మజార్, వార్డుసభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీసెల్ కోఆర్డినేటర్‌గా కొడిదేటి శంకర్



**రఘునాథపల్లి, జనవరి20 ప్రభాతవార్త :**
బీఆర్‌ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్‌గా రఘునాథపల్లి మండలంలోని కొడిదేటి శంకర్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎస్సీ సెల్ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా కోమల్లలో ఎమ్మెల్యే రాజయ్యకు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియచేశారు. తన నియామకానికి సహకరించిన జడ్పీటీసీ బొల్లం అజయ్, పార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్‌యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## దాతల సహకారం మరువలేనిది



**జఫర్‌గడ్, జనవరి20 ప్రభాతవార్త :**
దాతల సహకారం ఎంతో గొప్పదని కూనూరు గ్రామసర్పంచ్ ఇల్లందుల కుమార్, ఎంపీటీసీ శిరబోయిన సంధ్య శ్రీనివాస్ అన్నారు. జఫర్‌గడ్ మండలంలోని కూనూరు గ్రామంలో గల నాల్గవ అంగన్‌వాడీ సెంటర్‌లో దాతలు గుడాల రాకేష్‌రెడ్డి రూ.3500విలువగల ఫర్నీచర్ తన ఆర్థిక సహాయంతో పిల్లలకు కూర్చోవడానికి 15కుర్చీలు, వాటర్ ట్యాంక్, జగ్గులు, చార్ట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కుమార్ మాట్లాడుతూ రాకేష్‌రెడ్డి చేసిన సహాయానికి అభినందిస్తూ మిగతా అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు కనీస సౌకర్యాలు తీర్చేందుకు ఆర్థికసాయం చేసే దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సామాజిక సేవకులు పల్లెరాజిరెడ్డి, యాదనాల క్రాంతి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరంను తనిఖీచేసిన అదనపు కలెక్టర్

**జనగామ రూరల్, జనవరి20 ప్రభాతవార్త :**
బెనిఫిషర్స్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అధికారులకు సూచించారు. జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలో జరుగుతున్న కంటివెలుగు శిబిరంను శుక్రవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా శిబిరానికి వచ్చిన బెనిఫిషర్స్‌తో మాట్లాడి వారికి అందుతున్న వైద్యపరీక్షల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## కంటివెలుగు గురించి విస్తృత ప్రచారం చేయాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి20 ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ ప్రధాని కావాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని



ఇప్పగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. మన రాష్ట్రాన్ని అంధరహిత రాష్ట్రంగా చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. అందుకే 100రోజుల్లో 1కోటి 50లక్షల మందికి కంటిపరీక్షలు చేయాలనే లక్ష్యంతో ఈ ప్రోగ్రాం తీసుకరావడం జరిగిందన్నారు. రెండోవిడత కంటివెలుగు నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం 200కోట్లు మంజూరు చేసిందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే అక్కడికక్కడే రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో కంటివెలుగు శిబిరాల ఏర్పాటు ఉంటుందన్నారు. ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు అంకితభావంతో పనిచేయాలన్నారు. కంటివెలుగు కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద ఐ స్క్రీనింగ్ పథకం కాబట్టి దీనిని దిగ్విజయం పూర్తిచేస్తే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు మన రాష్ట్రం నమోదు అవుతుందని తెలియచేశారు. దేశంలో అందరికి కనువిప్పు కలిగే విధంగా కంటివెలుగు కార్యక్రమం పూర్తిచేస్తే గుర్తింపు తప్పక వస్తుందన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ జక్కుల పరుశరాములు, ఎంపీటీసీ నెలమంచిలి శైలజ అజయ్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, వైద్యాధికారి ప్రణీత, గ్రామశాఖ అధ్యక్షుడు జులుకుంట్ల రాజశేఖర్‌రెడ్డి, ఎన్నకూస రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందచేత

**లింగాలఘణపురం, 2జనవరి20 ప్రభాతవార్త :**
ఇటీవల నేలపోగుల గ్రామానికిచెందిన మెంతన అబ్బయ్య అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం మృతుడి కుటుంబాన్ని ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య పరామర్శించి క్వింటాల్ బియ్యంను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీతోపాటు ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, సీనియర్ నాయకులు ఆకుల ఎల్లమ్మ, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, గుగ్గిళ్ల సామిల్, గుగ్గిళ్ల రామచంద్రయ్య, మైల ఉప్పలయ్య, జోగు ఆంజనేయులు, వడ్లకొండ సత్తయ్య, జోగురాజు, యువజన కాంగ్రెస్‌నాయకులు ఆవుల హరీష్, గొలన్‌కొండ యాదయ్య, అబ్బసాయిలు, మెంతన సోమయ్య, ఎల్లేశన, కమ్మరి సత్తయ్య, యాదయ్య పాల్గొన్నారు.



## బీఆర్‌ఎస్ కోఆర్డినేటర్ మనోజ్‌రెడ్డికి పరామర్శ

**చిల్పూర్, జనవరి20 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన బీఆర్‌ఎస్ కోఆర్డినేటర్ కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి అనారోగ్యానికి గురికాగా, ఈసందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి సర్పంచ్ రవీందర్, కె.ఎల్లాగౌడ్, రచ్చరవి, బి.కుమార్ తదితరులు ఉన్నారు.



# కవితక్క పర్యటనను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

ఈనెల 22న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భూపాలపల్లి పర్యటనకు వస్తున్న ందున కార్మికులు విజయవంతం చేయాలని బ్రాంచీ మాజీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో శుక్రవారం



నిర్వహించిన గేట్ మీటింగ్‌లో నల్లబెల్లి సదానందం, గౌరిపతిశర్మ, రత్నం సమ్మిరెడ్డి, ఫిట్ కార్యదర్శి బాషనపల్లి కుమారస్వామి హాజర య్యారు. ఈ సందర్భంగా సమ్మ య్య మాట్లాడుతూ ఈనెల 22న కవితక్క ఉదయం 10 గంటలకు భూపాలపల్లి ఏరియా పర్యటనకు రానున్నారని, ఇందులో భాగంగా ఇటీవల మరణించిన కొక్కుల తిరుపతి కుటుంబాన్ని పరామర్శి ంచిన అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మించిన టీబీజీకేఎస్ భవనంను ప్రారంభించటం జరుగు తుందన్నారు. అనంతరం కార్య కర్తల సమావేశం నిర్వహిస్తున్న ందున కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఘనంగా స్వాగతం పలకాలని కోరారు.

# ప్రతి ఒక్కరు కంటిపరీక్షలు చేపించుకోవాలి

**కాటారం, జనవరి 20, ప్రభాతవార్త**

కంటివెలుగు కార్యక్రమంలో 18 ఏళ్లు దాటిన వారంతా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపిడివో ఆంజనేయులు కోరారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సుందర్‌రాజ్‌పేజ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కంటివెలుగు శిభిరంను పరిశీలించారు. గ్రామాల్లో కంటిచూపుతో బాధపడే వారికి ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందజేయటం జరుగుతుందని అన్నారు. కొత్తపల్లిలో ఈనెల 25వరకు, కాటారంలో ఫిబ్రవరి 28 వరకు శిభిరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ రఘురాంనాయక్, డాక్టర్ మౌనిక, పంచాయతి కార్యదర్శి జ్యోత్స్న, సిసి విజేత తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ అవార్డు గ్రహిత చందర్‌రావును సన్మానించిన జీఎం



**భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డు అందుకున్న భూపాలపల్లి ఏరియాకు చెందిన బందెల చందర్‌రావును శుక్రవారం భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అభినందించటంతో పాటు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరి ఆంతోటి నాగేశ్వర్‌రావు, ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, వ్యవస్థాపక అద్యక్షుడు ఎంవి రావు, అజ్మీర తుకారాం, లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రావు, కుమారస్వామి, కిష్టస్వామి, మండల శ్రీనివాస్, వాసు, కాపు శ్రీను, భద్రయ్య, పులి సంపత్, చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సాఫ్‌బాల్ జట్టుకు టీషర్టుల పంపిణీ

**భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 21 నుంచి 23 వరకు అంబేద్కర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొంటున్న జట్టుకు టీ షర్టులను శుక్రవారం సాయంత్రం అందజేశారు. ఈ పంపిణీ కార్యక్ర మంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరి గండ్ర గౌతంరెడ్డి క్రీడాకారులకు టీషర్టులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి అభినవ్ వినయ్ పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ క్యాలండర్ ఆవిష్కరణ



**భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ క్యాలం డర్‌ను శుక్రవారం భూపాలపల్లి సింగరేణి జీఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు ఏరియా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బందెల చందర్‌రావు అద్యక్షత వహించగా జీఎం బళ్లారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై క్యాలండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరి ఆంతోటి నాగేశ్వర్‌రావు, ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, వ్యవస్థాపక అద్యక్షుడు ఎంవి రావు, అజ్మీర తుకారాం, లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రావు, కుమారస్వామి, కిష్టస్వామి, మండల శ్రీనివాస్, వాసు, కాపు శ్రీను, భద్రయ్య, పులి సంపత్, చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అందత్వ నిర్మూలనకు కంటివెలుగు

**రేగొండ, జనవరి 20, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందత్వ నివారణ కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమంను నిర్వహించటం జరుగు తుందని మండల ప్రత్యేక అధికారి సామ్యూల్ అన్నారు. రేగొండ మండలంలోని రంగయ్యపల్లి, రాజక్కపల్లి, రేగొండలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిభిరాలను సందర్శించారు. శుక్రవారం రంగయ్యపల్లిలో 127, రాజక్కపల్లిలో 107, రేగొండలో 182 మందికి కంటి అద్దాలను పంపిణీ చేయటం జరిగిందని సామ్యూల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సురేందర్, పిహెచ్‌సి డాక్టర్ హిమబిందు, వైద్యాధికారులు రఘురాం, పావని, గౌతం తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీధర్‌బాబు

**మహాముత్తారం, జనవరి 20, ప్రభాతవార్త**



మహాముత్తారం మండలం లోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను శుక్రవారం ఏఐస ీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. మండలంలోని చింతలపల్లి, గొల్లపల్లి, నర్సింగాపూర్, పీకుడుపల్లి, కట్టకిందిపల్లి, పెగడపల్లి, ప్రేమ్‌నగర్, బోర్లగూడెం గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షుడు పక్కల సడవలి, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, ఎంపిపి రత్నం సుభద్రసడవలి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారదదుర్గయ్య, డీసీసీ కార్యదర్శి తూటి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు జాడి రాజయ్య, ఉపాధ్యక్షుడు రామోజీ, గడ్డం రాజబాబు, అనుప వెంకటయ్య, రంగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌ఫిఎస్ మండల కన్వీనర్‌గా శ్రీధర్

**కాటారం, జనవరి 20, ప్రభాతవార్త**



కాటారం మండలం ఎంఆర్‌పిఎస్ కన్వీనర్‌గా మంతెన శ్రీధర్‌ను నియమించినట్లు జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంతెన శ్రీధర్ మాట్లాడుతూ మంద క్రిష్ణమాదిగ ఆదేశాల మేరకు రాబోయే రోజులలో నాయకత్వం ఇచ్చే పిలుపు మేరకు ఉద్యమంలో పనిచేస్తామని వెల్లడించారు. తమ నియామకంకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పోడు భూమి హక్కు పత్రాలను అందజేయాలి

**కాటారం, జనవరి 20, ప్రభాతవార్త**



అటవీ హక్కుల చట్టంను 2006 నుంచి 2015 వరకు పొడిగించాలని, పోడు భూముల హక్కు పత్రాలను అందజేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అద్యక్షులు పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. కాటారం మండల కేంద్రంలోని శ్రీ హర్షిత డిగ్రీ కాలేజిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలకు పోడు భూమి హక్కు పత్రాలను అందజేయాలని, బీసీలకు 52 శాతం , ఎస్సీలకు 27 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ధరణి పోర్టల్‌ను రద్దుచేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బచ్చల ఎర్రయ్య, పీక కిరణ్, నారమల్ల సారయ్య, గుంటి రామయ్య, సంపత్, బాపు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు కేవిపిఎస్ సన్మానం

**కాటారం, జనవరి 20, ప్రభాతవార్త**



కాటారం మండల తహసీల్థార్‌గా నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన దివాకర్‌రెడ్డిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆద్వర్యంలో నాయకులు శుక్రవారం ఘనంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు ఇసునం మహేందర్, మండల అద్యక్షుడు కొలుగూరి రవీందర్, మెరుగు రాజయ్య, చంటి మల్లేష్ పాల్గొన్నారు.

# కంటివెలుగు శిభిరంను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని వివేకానంద స్కూల్ సమీపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రెండవ విడత కంటివెలుగు శిభిరంను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిభిరంకు హాజరైన వారితో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. శిభిరంకు వచ్చే వారికి మెరుగైన పరీక్షలు నిర్వహించి అవసరమైనచో కంటి అద్దాలను అందజేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్ధ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, కమీషనర్ పూజారి అవినాష్, కౌన్సిలర్‌లు పిల్లలమర్రి శారదనారాయణ, ముంజాల రవీందర్, చల్లా రేణుక, సజ్జనపు స్వామి, జక్కం రవీందర్, నెరుమట్ల కమల, నాయకులు కటుకోజ్వల రాజు, క్యాతరాజు సాంబమూర్తి, బుర్ర సదానందం, పెరుమాండ్ల చంద్రమౌళి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఒనపాకల రాజయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎస్‌పి మండల ఇంచార్జీల నియామకం

*భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త*



మహాజన సోషలిస్టు పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలాలకు ఇంచార్జీలను నియమించినట్లు జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి ప్రకటించారు. జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న అద్యక్షతన జరిగిన సమావేశంలో భూపాలపల్లి మండలంకు నోముల శ్రీనివాస్, గణపురం ఇంజపల్లి ప్రవీణ్, రేగొండ, చిట్యాల గాజుల బిక్షపతి, టేకుమట్ల గట్ల రాజన్న, మొగుళ్లపల్లి అంబాల చంద్రమౌళి, మహాముత్తారం, పలిమెల మారపాక లచ్చయ్య, మల్హర్ కేసారపు నరేష్, భూపాలపల్లి పట్టణ ఇంచార్జీగా అంతడుపుల సురేష్‌లను నియమించినట్లు వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు అణచివేతకు గురవుతున్న మాదిగల హక్కుల సాధన కోసం ఈ ఇంచార్జీలు దశలవారిగా పోరాట, ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి, బట్టు విజయ్, మారపాక లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువజన కళా ఉత్సవ కరపత్రం విడుదల

*భూపాలపల్లిరూరల్, జనవరి 20, ప్రభాతవార్త*

ఈనెల 22న పొట్టి శ్రీరాములు యూనివర్సిటిలో జరగబోయే యువజన కళా ఉత్సవ కరపత్రంను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. శ్రీశ్రీ కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారద్యంలో జాతీయ కన్వీనర్ రమావతి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అద్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి నిర్వహణలో ఆదివారం నిర్వహించే కరపత్రంను యువజన రాష్ట్ర ఉపాద్యక్షుడు బేతు సునిల్ యాదవ్ ఆద్వర్యంలో జిల్లా గ్రంధాలయ సంస్ధ చైర్మన్ బుర్ర రమేష్, డిపిఆర్ఓ శ్రీధర్, కళాకారుడు రాజు ఆవిష్కరించారు.

## విద్యార్ధుల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలి

*భూపాలపల్లిరూరల్, జనవరి 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్ధుల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్ మెంట్‌లను వెంటనే చెల్లించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేవైఎం అద్యక్షుడు గొర్రె శశికుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో మరచిపోలేని విద్యార్థి త్యాగాలతో ఏర్పడిన రాష్ట్రంలో సీఎం కేసిఆర్ విద్యార్ధులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్ధులకు పెండింగ్‌లో ఉన్న 18 లక్షల ఫీజు రియంబర్స్‌మెంట్, 5300 కోట్ల ఉపకార వేతనాల నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. బీజేపీ జిల్లా అద్యక్షుడు కన్నం యుగేందర్, రాష్ట్ర నాయకులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా నాయకులు రామక్రిష్ణ, పాగే రంజిత్, కాంపల్లి మదుకర్, సురేష్, గణేష్, రాకేష్, బుర్ర సాయి, దయ్యాల కిరణ్, శ్రీధర్, సుధాకర్, రాజ్‌కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై స్పష్టత ఇవ్వాలి

*కోల్‌బెల్ట్, జనవరి 20, ప్రభాతవార్త*

భూపాలపల్లి పర్యటనకు వస్తున్న టీబీజీకేఎస్ గౌరవ అద్యక్షురాలు కవిత కార్మికులకు చెందిన సమస్యల విషయంలో స్పష్టత ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గని వద్ద శుక్రవారం ఫిట్ కార్యదర్శి రమేష్ అద్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించగా కంపేటి రాజయ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ వయోపరిమితిని 40 ఏండ్లకు పెంపు విషయంలో స్పష్టత ఇవ్వాలని, లేబర్ కమీషనర్ వద్ద చేసిన అగ్రిమెంట్‌ల అమలు విషయంలో జరుగుతున్న జాప్యంకు సమాదానం చెప్పాలని, సింగరేణిలో అమలు చేస్తున్న కాంట్రాక్టీకరణ, ప్రవేటీకరణ విషయంలో కవిత తమ విధానంను ప్రకటించాలని కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు.

# కవితక్క ఆద్వర్యంలో కార్మికుల అనేక హక్కుల సాధన

*భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త*



టీబీజీకేఎస్ గౌరవ అద్యక్షురాలు కవితక్క ఆద్వర్యంలో సింగరేణి కార్మికులకు సంబందించిన అనేక హక్కులను సాధించటం జరిగిందని యువ కార్మిక నాయకులు రత్నం అవినాష్ వెల్లడించారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్ అగ్ర నాయకులు బి వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య ఆద్వర్యంలో అనేక హక్కులను సాధించటం జరిగిందని అన్నారు. కారుణ్య నియామకాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కార్మికుల వారసులకు 13 వేల మందికి ఉద్యోగ అవకాశం కల్పించబడిందని, కార్మికుల తల్లిదండ్రులకు ఉచితంగా కార్పోరేట్ వైద్యం, జాతీయ కార్మిక సంఘాల వలన నిలిచిపోయిన 3400 పెండింగ్ ఉద్యోగాలు డిపెండెంట్‌లకు ఒకే ధపాలో అవకాశం కల్పించటం, అదనపు రెండు పిహెచ్‌డిల అమలు, పది లక్షల ఇంటి రుణంకు వడ్డీ తిరిగి చెల్లింపు, బేసిక్‌పై 1 శాతం విద్యుత్ చార్జీల రద్దు , ఏసీ పెట్టుకోవటానికి అనుమతి, ఉచిత విద్యుత్ అమలు చేయటం జరిగిందన్నారు. గని ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 20 లక్షల మ్యాచింగ్ గ్రాంట్, విధి నిర్వహణలో సహజ మరణం చెందితే రూ. 15 లక్షల మ్యాచింగ్ గ్రాంట్, తెలంగాణ ఇంక్రిమెంట్, అండర్‌గ్రౌండ్ కార్మికులకు యూనిఫాం, 16 నుండి 29 శాతం వరకు లాభాల వాటా పెంపు, కోలిండియాలో లేని విధంగా సింగరేణిలో మహిళలకు డిపెండెంట్ అవకాశం, ఉద్యోగం వద్దనుకునే వారికి కోలిండియా కన్నా బిన్నంగా 25 లక్షల చెల్లింపు, విద్య, వైద్య సదూపాయాలను కల్పించిన ఘనత టీబీజీకేఎస్ గౌరవ అద్యక్షురాలు కవితక్కకు చెందుతుందని అన్నారు. ఈనెల 22న భూపాలపల్లి ఏరియాలో కవితక్క పర్యటన సందర్భంగా యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా స్వాగతం పలకాలని ఈ సందర్భంగా రత్నం అవినాష్ కోరారు. ఈ సమావేశంలో యువ కార్మికులు నరేష్, లక్కాకుల శ్రీనివాస్, సురేష్, నరేందర్, కిరణ్, నరేష్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వినియోగదారులపై భారం మోపే ఆదేశాలు ఉపసంహరించుకోవాలి

*భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త*



వినియోగదారులపై భారాలు మోపే రెగ్యులేటరి కమీషన్ ఆదేశాలు ఉపసంహరించుకోవాలని సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సమావేశం కంపేటి రాజయ్య అద్యక్షతన శుక్రవారం పట్టణంలోని శ్రామిక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ ప్రతి నెలా ఇందన సర్దుబాటు చార్జీలను పెంచుకోవచ్చని, ఈ పెంపుదలకు రెగ్యులరేటరి కమీషన్ అనుమతులు అవసరం లేదని తెలుపుతూ డిస్కంలు విద్యుత్ నియంత్రణ మండలికి స్వేచ్ఛ కల్పించటం పట్ల తీవ్రంగా ఖండించారు. తక్షణమే అటువంటి విధానాలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో పేద మద్య తరగతి ప్రజలపై అదనపు భారం పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు సిహెచ్ రమేష్, రాజేందర్, కిరణ్, వెలిశెట్టి రాజయ్య, రజాక్, కిట్టు, రఫీ పాల్గొన్నారు.

## 317 జీవో బాధితులకు న్యాయం చేయాలి


*భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త*



రాష్ట్రంలో బదిలీలు, పదోన్నతుల దృష్ట్యా 317 జీవో బాధిత ఉపాద్యాయులకు న్యాయం చేయాలని పిఆర్‌టియు తెలంగాణ జిల్లా సహాద్యక్షులు మంద రమేష్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో శుక్రవారం పిఆర్‌టియు తెలంగాణ డైరీని ఎయంవో కాగితపు లక్ష్మణ్, నోడల్ ఆఫీసర్ మందల రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మంద రమేష్ మాట్లాడుతూ స్ధానికతను కోల్పోయిన ఉపాద్యాయులకు తిరిగి వారి స్ధానిక జిల్లాకు పంపించటానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు. 13 జిల్లాల బ్లాక్ చేయబడిన స్పౌజ్ ఉద్యోగులందరికి మానవతా దృక్పదంతో న్యాయం చేయాలని కోరారు. జిల్లా అద్యక్షుడు రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్, కురుసం అశోక్, జయప్రకాష్, మల్లయ్య, గోనె శ్రీనివాస్, రఘు, శరత్ పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లికి అయ్యప్పప్రసాదం అందజేత

*రాయపర్తి, జనవరి 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు శుక్రవారం బూరానహాన్‌పెల్లి సర్పంచ్ సూదుల దేవేందర్ అయ్యప్పస్వామి దీక్ష విరమించి స్వామిని దర్శనం చేసుకొని శబరిమల నుండి తీసుకొని వచ్చిన అరవణ పాయసంప్రసాదంను అందజేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ అయ్యప్పస్వామి మాలాదారణం ఎంతో శక్తివంతమైనదని కఠిన నియమాలతో ఆచరించే అయ్యప్ప దీక్ష ఆధ్యాత్మికత భావాన్ని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యాన్ని సైతం పెచుతుందని దీక్ష కాలంలో నిష్టతో ఓ క్రమ పద్దతిలో జీవనం సాగించడం, నిత్య దేవుడిని ధ్యాన్యం చేయడం వల్ల ఎన్నో ఫలితాలు ఉంటాయని కఠినమైన నియమాలు అయ్యప్ప కృతపతో స్మాములకు లభించే ఆరోగ్య ఫలాలు అభిప్రాయన్నారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో విద్యార్థులు సమయాన్ని వినియోగించుకోవాలి



*మహబూబాబాద్ రూరల్, జనవరి 20, (ప్రభాతవార్త):*
ఇప్పటినుండే విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా క్రమశిక్షణతో చదివినట్లయితే అనుకున్న లక్ష్యాన్ని చేరగలరని వరంగల్ రోటరీ క్లబ్ చైర్మన్ రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మాధవాపురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందచేయడం కోసం ఉపాధ్యాయులకు 10వ తరగతికి సంబంధించిన రోటరీ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో పుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంక బద్రీనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం సుమారు 20 వేల విలువ గల పుస్తకాలను పంపిణీ చేసిన క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ హర్షం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



*మహబూబాబాద్ రూరల్, జనవరి 20, (ప్రభాతవార్త):*
ప్రజలు కంటి వెలుగు పథకాన్ని ఉపయోగించుకోవాలని మండల వైస్ ఎంపీపీ యల్లి మల్లయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో ప్రారంభమైన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావల్సిన కళ్లజోళ్లను, మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ప్రభుత్వమే చేయించి వారికి కంటిపరికరాలను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సుధీర్ నాయక్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## టై, బెల్టులు పంపిణీ చేస్తున్న స్ఫూర్తి ఎడ్యుకేషన్ సంస్థ



*కురవి, జనవరి 20, (ప్రభాతవార్త):*
స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ వ్యవస్థాపకులు శ్రీరామ సహాయం శ్రీధర్ రెడ్డి స్కూలు పిల్లలకు టై, బెల్టులు పంపిణీ చేశారు. శుక్రవారం మండలంలోని సూదనపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ దాతలు ప్రతాపని రాజేశ్వరరావు తల్లితండ్రులు ప్రతాపని కనకవల్లక్ష్మి, వెంకట కృష్ణయ్య గార్ల జ్ఞాపకార్థంగా టై, బెల్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో చదివే పేద విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవ సలహాదారులు ఆకుల శ్రీకాంత్, ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్, మధావరావు, ఎండి. అంజద్ పాషా, ఎస్‌కె అస్మత్ పాషా, బి. విజయ్, బి. సంధ్యారాణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలుచేయాలి

*దంతాలపల్లి, జనవరి 20, (ప్రభాతవార్త):*
వ్యవసాయ రంగానికి సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలుచేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ పరంగా ఉన్న దేవాలయ, ధర్మాదాయ భూములను పంపిణీ చేయాలని, గ్రామాలలో రిజిస్టర్‌లో వ్యవసాయ కార్మికుల పేర్లను నమోదుచేసి గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు. 57 సం॥లు నిండిన వ్యవసాయ కార్మికునికి ప్రతి నెల 10 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూంలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో నాయకులు పిల్లి రామకృష్ణ, జాటోత్ కృష్ణ, రాములు, మల్లయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల జాబితాను పకడ్బంధీగా రూపొందించాలి



*మహబూబాబాద్, జనవరి 20, (ప్రభాతవార్త):*
ప్రత్యేక ఓటర్ల జాబితాను పకడ్బంధీగా రూపొందించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు బాలమాయాదేవి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ల జాబితా రూపకల్పనపై జిల్లా కలెక్టర్ కె. శశాంకతో కలిసి సమావేశం నిర్వహించారు. జాబితాపై బిఎల్ఓ స్థాయిలో పరిశీలన చేపట్టి, ఓటర్ కార్డుకు ఆధార్ లింకేజ్ చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సహాయ ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి తొలగించిన ఓటర్ల నివేదికపై సమగ్ర వివరణ ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఓటర్ జాబితాలో అంతరాలను తొలగిస్తూ ఏమైనా తప్పులు పడితే సరిదిద్దే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, స్వీప్ నోడల్ అధికారి సూర్యనారాయణ, తహశీల్దార్లు, తదితరులు, పాల్గొన్నారు.

### బాబురావు కుటుంబాన్ని పరామర్శించిన వెంకన్న



*ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 20:*
మండలంలోని చింతల పల్లి గ్రామానికి చెందిన ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు స్టాఫ్ రిపోర్టర్ కుడితాడి బాబురావు తండ్రి కుడితాడి రాజేశ్వరన రావు ఇటీవల పరమాపదించగా వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. వారితో పాటు బలేరావు, మనోహర్ రావు, జెండా రాజేష్, గుండెకారి రంగారావు, హింగే శివాజీ, హింగే బాస్కర్, తెలంగాణ వాణి ఎడిటర్ సంపత్ కుమార్, సుదినే సుధాకర్, రామారావు, కుడితాడి రాజు, సధాకర్ రావు,,సౌంతాజి నాగేశ్వర్ రావు, రవిందర్, నర్సింగం, చత్రపతి, బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గూటికి కాంగ్రెస్ ఎంపిటిసిలు



*భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 20:*
మండల ఎంపిటిసితో సహా పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ సమక్షంలో చేరారు. హైదరాబాద్ ఈటెల నివాసంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియ జేశారు, పార్టీలో చేరిన వారిలో మండల ఎంపిటిసి గోపి శర్మ, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాశ్, మాజీ ఉపాధ్యక్షులు వొద్దుల సంపత్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాల్లపెల్లి కిరణ్, మాజీ బిసి సెల్ అధ్యక్షుడు పొన్నాల మురళి, గొల్లపల్లి రవిందర్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పైడిపెల్లి పృధ్విరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు


## ఉపాధ్యాయులకు అన్యాయం జరిగే జీవోలను రద్దు చేయాలి



*మహబూబాబాద్ రూరల్, జనవరి 20, (ప్రభాతవార్త):*
అడక్వసీ అనేపేరుతో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులను వారికి సంబంధించిన రిజర్వేషన్ నిష్పత్తి 15 నుండి 6 శాతానికి తగ్గించే విధంగా జీవో నెం.2, 18ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టబోయే ఉపాధ్యాయ ప్రమోషన్లలో అడక్వసీ అనే పదాన్ని తొలగించి నియామక సమయంలో ఓపెన్ కేటగిరీలో సెలెక్టు కాబడిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్ కలిపించాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రునాయక్, కోడెం రజిత, చెవుల నాగార్జున, దేవ్‌సింగ్, మేడ వెంకటేశ్వర్లు, సోలం నర్సయ్య, వాసం నాగేశ్వరరావు, లునావత్ రమేష్ కుమార్, ఎస్. అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి



*మహబూబాబాద్, జనవరి 20, (ప్రభాతవార్త):*
జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు, ఇతర జిల్లాలకు చెందిన రైతులు పండించిన మిర్చి పంటను మార్కెట్‌లో విక్రయాలు జరిపేందుకు మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు గుణగంటి రాజన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో అధికారులకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిర్చి కొనుగోలు కేంద్రం మార్కెట్‌లో లేకపోవడం వలన చిల్లర వ్యాపారస్తుల దగ్గర అమ్ముకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. జిల్లా కేంద్రం శివారు ప్రాంతంలో సుమారు 40 నుండి 50 దాకా చిల్లర కాంటాలు ఉన్నాయని రైతులు అక్కడే అమ్ముకొనే పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే మిర్చి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్‌లో ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్, రైతులు, పాల్గొన్నారు.

## దశల వారిగా అన్ని ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 20, (ప్రభాతవార్త):*



జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు ప్రాంతంలో దశల వారిగా సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ అన్నారు. శుక్రవారం ఎల్ఆర్ఎస్ మున్సిపల్ నిధులు కోటి యాభై లక్షలతో సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బి. నీరజా రెడ్డి ధర్మన్న, నాయకులు శ్యాం ప్రసాద్, బానోత్ శ్రవణ్ కుమార్, వెంకన్న, నవీన్, అజయ్, శ్రీదేవి, పావని, శాంత, రమేష్, పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

అనంతగిరి, జనవరి 20 (ప్రభాతవార్త)




మండలంలోని అన్ని గ్రామాల్లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగుతుంది. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని కంటి వెలుగు ప్రత్యేక అధికారి, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు. మాట్లాడుతూ 100 రోజుల పాటు జరిగే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం మంచి లక్ష్యంతో కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినందున ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. మండలంలో నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం కంటి వెలుగు శిబిరాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎస్పీని పరామర్శించిన మంత్రి సత్యవతి రాథోడ్

మునగాల, జనవరి 20 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం గిరిజన సంక్షేమ, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వారి నివాసానికి వెళ్లి కోటిరెడ్డిని పరామర్శించారు. ఈ




సందర్భంగా హనుమారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హనుమారెడ్డి మృతి చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, యలకా వెంకటరెడ్డి, పలువురు ప్రముఖులు, కోటిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మై ఛాయిస్ - మై ఫ్యూచర్‌పై అవగాహన సదస్సు

మునగాల, జనవరి 20 (ప్రభాతవార్త)

స్థానిక ఆదర్శ పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాలకు సంబంధించి నా భవిష్యత్ – నా ఎంపిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఐటి మద్రాస్ ప్రతినిధి కె. బాలరాజు, సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ తరపున జగదీశ్వర్‌లు పాల్గొన్నారు. నిత్యజీవితంలో సైన్స్ ప్రాధాన్యత, వివిధ అంశాలలో సైన్స్ ప్రాముఖ్యతను సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ వారు వివరించారు. ఈ సందర్భంగా దాదాపు 32 సైన్స్ అంశాలకు సంబంధించిన 250 పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ప్రోగ్రాం పాఠశాల కోఆర్డినేటర్ ప్రసన్నకుమారి,




## కంటి లోపాలను నివారించడానికే కంటి వెలుగు

నెల్లికుదురు, జనవరి 20, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్యసేవలు అందించి, కంటి లోపాలను నివారించడానికే కంటి వెలుగు ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నదని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక డాక్టర్ వంశీక్రిష్ణ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలతో కొనసాగుతున్న కంటి వెలుగు పరీక్షా కేంద్రంలో ఈ నెల 18నుండి నేటి వరకు 319 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 143మందికి వైద్య పరీక్షల సిఫారస్ మేరకు కంటి అద్దాలను ఉచితంగా అందచేయడంతో పాటు మందులను అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్య అధికారి వెంకన్న, ఎచ్ఈఓ వెంకటేశ్వర్లు, పిఎచ్ఎన్ వీరన్న, సూపర్‌వైజర్ మంగమ్మ, ఆప్తమలాజీస్ట్ వెంకన్న, ఎఎన్ఎం భూలక్ష్మి, ఉపేంద్ర, రొజారమణి, రమాదేవిలతోపాటు అంగన్‌వాడీలు ఐ పద్మ, మద్ది విజయ, టి జ్యోతి, ఎ మాదవి అశాలు బేతుమల్ల విమల, మయ్య స్వరూప, అరుణ, స్వరూప, సావిత్రి, రజిత, వెంకటలక్ష్మిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మర్రిగూడ, జనవరి 20 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని మాజీ ఎంపిటిసి, బిజెపి జిల్లా నాయకులు వెంకటంపేట బాలయ్య విమర్శించారు. బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు, ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్‌లు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బకాయి ఫీజులు, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ధర్నా చేస్తున్న బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నర్రా పరమేష్, బోయపల్లి రాజుగౌడ్, రాజేందర్‌నాయక్, పల్లె వెంకటేష్, రామలింగం, మామిడి పరశురామ్, యాదగిరిగౌడ్, శేఖర్, జరుపుల సుమన్, బాలాజినాయక్, అయిలి పెద్దయ్యగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరం

అనంతగిరి, జనవరి 20 (ప్రభాతవార్త)

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువు లకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని శుక్రవారం సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామా ల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 45 పశువులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి సురేంద్ర, డాక్టర్ రవికుమార్, పశు వైద్య సిబ్బంది , ప్రైవేట్ వ్యాక్సినేటర్స్ కరుణాకర్, ప్రదీప్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## డంపింగ్ యార్డును తొలగించాలి

అనంతగిరి, జనవరి 20 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ సమీపంలో కోదాడ మున్సిపాలిటీ చెత్త వేయడం కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షురాలు నలమాద పద్మావతిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీ పరిధిలో చెత్తను సేకరించి వెంకట్రాంపురం సమీపంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి వ్యర్థాలను వేయడం వలన గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అంతే కాకుండా గాలితో పాటు భూగర్భ జలాలు కలుషితమై నిరుపేద ప్రజలు అనారోగ్యాల పాలై వివిధ రకాల వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డంపింగ్ యార్డును తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం



మర్రిగూడ, జనవరి 20 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం మండల వ్యాప్తంగా రెండవ రోజు కొనసాగింది. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు కోరు తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికి దిశానిర్దేశం కావాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, మెండు నరి ్సంహారెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మర్రి గూడ సర్పంచ్ నల్ల యాదయ్య, డాక్టర్లు దీపక్, విజయ్, ఎంపీడీవో వెంకటే శ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో యూసుఫ్, రామిరెడ్డి, పందుల కృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని యువకుడు మృతి

చౌటుప్పల్, జనవరి 20 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన ఊడుగు హరీష్(19) అనారోగ్యంతో శుక్రవారం ఇంట్లో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఊడుగు లక్ష్మణ్ కుమారుడైన హరీష్ డిగ్రీ మొదటి సం.రం చదువుతున్నాడు. గత 15 రోజులుగా దిగాలు చెందుతూ ఇంట్లోనే ఉంటున్నాడు. తండ్రి ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న తరుణంలో బయటికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవ్వరు లేనిది చూసి దూలానికి చీరెతో ఉరేసుకుని మృతి చెందాడు. తండ్రి ఇంటికి తిరిగి వచ్చే సమయానికి ఉరేసుకుని మృతి చెందాడని, ఈ మేరకు తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు.

# వేయింగ్ మిషన్లు అందజేసిన సర్పంచ్



**కేసముద్రం, జనవరి 21, ప్రభాతవార్త**
మండలంలోని బేరువాడ గ్రామంలో నిర్వహిస్తున్న రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు స్థానిక సర్పంచ్ ముదిగిరి సాంబయ్య వెయింగ్ మిషన్లు బహుకరించారు. ఈమేరకు శుక్రవారం బేరువాడ గ్రామంలో సిడిపిఓ డెబోరా, సూపర్‌వైజర్ దుర్గల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ ఈ వేయింగ్ మిషన్లను అంగన్‌వాడీ టీచర్లకు అందజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాంబయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ ధృష్టికి తీసుకురావాలని కోరారు. సిడిపిఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజమణిభీముడు, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గూడూరు ఎంపిడిఓగా రోజారాణి



**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త**
గూడూరు ఎంపిడిఓగా రోజారాణి శుక్రవారం భాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపిడిఓగా పని చేసిన విజయలక్ష్మిని దంతాలపల్లి ఎంపిడిఓగా బదిలీ చేసిన క్రమంలో కేసముద్రం ఎంపిడిఓగా పని చేస్తున్న రోజారాణిని గూడూరు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈమేరకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రోజారాణి రిపోర్టు చేసి భాధ్యతలు చేపట్టారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపిపి జెడ్పిటిసిలు



**చిట్యాల, జనవరి 20, ప్రభాతవార్త**
పద్మశాలి వివర్స్ వెల్ఫేర్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపిపి దావు వినోద వీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్‌లు శుక్రవారం ఆవిష్కరించారు. సొసైటీ అధ్యక్షుడు ఈగ కోటి ఆధ్వర్యంలో ఆవిష్కరించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కటుకూరి నరేందర్, ఎంపిటిసి సభ్యురాలు కటుకూరి పద్మ, సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కోశాధికారి సామల రాజే ందర్, ఉపాధ్యక్షుడు సామల రమేష్, ఆడిట్ సభ్యుడు చిప్ప విశ్వనాథం, సభ్యులు నాగుల రమేష్, క్యాత ం మార్కండేయ, చింతకింది దశరథం, సామల యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

# మిరప పంటలో క్షేత్ర ప్రదర్శన



**చిట్యాల, జనవరి 20, ప్రభాతవార్త**
మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన రావుల సురేష్ మిర్చి పంటలో శుక్రవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈషా అగ్రి సీడ్ వారి ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శనను తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి సుమారు 500 మంది రైతులు పాల్గోన్నారు. ఈషా గోల్డ్ 5186 రకం, సలర్ సన్నాలకు చెందిన మిర్చి రకం విధివిగా పెరిగి పంట దిగుబడి అధికంగా వసు ్తందని రీజినల్ మేనేజర్ కట్ల శ్రీనివాస్ తెలిపారు. కాయ రంగు పరిమాణం మొదటి దశ నుండి చివరి వరకు అలాగే ఉంటుందని పేర్కోన్నారు. కార్యక్రమంలో భవాని ట్రేడర్స్ భగవతి ట్రేడర్స్ కంపెనీ బాధ్యులతో పాటు చిట్యాల, చల్లగరిగ, రేపాక గ్రామాలకు చెందిన రైతుల పాల్గోన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటలతో నికర ఆదాయం



**చిట్యాల, జనవరి 20, ప్రభాతవార్త**
ఆయిల్ ఫామ్ పంటల సాగుతో రైతులకు పెట్టుబడులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉధ్యానవన శాఖ అధికారి సునీల్ కుమార్‌లు అన్నారు. మండలంలోని జూకల్, నైన్‌పాక గ్రామాలలోని రైతు వేదికల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయిల్ ఫామ్ రైతులకు వెంటనే తమ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. సమావేశంలో ఏడిఏ నర్సింగం, ఏవో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, తొట్ల లక్ష్మి ఐలయ్య, ఎంపిటీసీలు జంబుల తిరుపతి, కట్టే కోళ్ల రమేష్, రైతులు, రైతు సమన్వయ కో ఆర్డినేటర్లు రైతులు పాల్గోన్నారు.

## స్వయం కృషి మహిళా సొసైటీలో కంటి వెలుగు కార్యక్రమం

### -ప్రారంభించిన తీగల సుభ

**పోచమ్మమైదాన్, జనవరి 20, ప్రభాతవార్త**
గ్రేటర్‌వరంగల్ నగరంలోని స్వయంకృషి మహిళా సొసైటీ, ప్రెసిడెంట్ తీగల సుభ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో ప్రెసిడెంట్ తీగల సుభప్రారంభించి సుమారు 40 మంది వృద్ధులకు కంటి వైద్య నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించి వారికి కంటి అద్దాలు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం హర్షనీయమని అమలవుతున్న పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మెంబర్స్, డాక్టర్ లావణ్య, ఏఎన్ఎంలు సరిత, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ





**బచ్చన్నపేట, జనవరి20 ప్రభాతవార్త :**
మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, నోడల్ ఆఫీసర్ డీవీఎల్ఎన్.మూర్తి చేతుల మీదుగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీపీ నాగజ్యోతి మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పేద విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు రూపొందించాలని పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా మండలంలోని ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజనర్సయ్య, నర్సిరెడ్డి, నాయకులు కృష్ణంరాజు, మండల టీపీ యుఎస్ అధ్యక్షులు భాస్కరుని పృథ్వీరాజు, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, వేణుగోపాల్, కోటి విష్ణుకుమార్, అశోక్, అరుణ, జ్యోతి, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సద్గురు సేవాలాల్ మహరాజ్ ఆలయనిర్మాణానికి విరాళం



**దేవరుప్పుల, జనవరి20 ప్రభాతవార్త :**
సద్గురు సేవాలాల్ మహరాజ్ అండ్ మేరమ్మ యాడి మందిర నిర్మాణంకోసం దేవరుప్పుల మండలం, నల్లకుంట తండా గ్రామసర్పంచ్ బానోతు రాజన్న రూ.10,116విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షులు డా.రవిరాథోడ్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు ధరావత్ గణేష్, గ్రామపార్టీ అధ్యక్షులు సంతోష్‌నాయక్, పాలకుర్తి ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి శంకర్, వార్డుసభ్యులు, ముఖ్యనాయకులు, భూ జియానాయక్, సోమ్లా, భాస్కర్, మల్లు, మహేందర్, సురేష్, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామస్వామి దేవస్థానంకు కంప్యూటర్‌ను బహుకరించిన కెనరాబ్యాంక్



**లింగాలఘణపురం, జనవరి20 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండలంలోని నవాబుపేటలో శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంకు శుక్రవారం రోజు కెనరా బ్యాంక్ నెల్లుట్ల బ్రాంచ్ మేనేజర్ శివకుమార్, శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నవాబుపేట ఈవో లక్ష్మీప్రసన్న దేవస్థానం ఆఫీస్ కొరకు కెనరాబ్యాంక్ వారు కంప్యూటర్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ వర్క్స్ చైర్మన్ తీగల శ్రీనివాస్‌గౌడ్, కోతిరాజు, సీనియర్ అసిస్టెంట్ కుర్రంల మోహన్, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారునికి తమ హక్కులపై అవగాహన కల్పించాలి



### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌరసరఫరాల ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కనీస మద్దతు ధర కింద వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఎన్ఎఫ్ఎస్‌సి చట్టం 2013కింద జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం ప్రజాపంపిణీ వ్యవస్థ పీడీఎఫ్ కింద ఈపాస్ యంత్రాల ద్వారా నిత్యావసర సరుకులు బియ్యం, చక్కెర పంపిణీ చేయడం జరుగుతుందని, మధ్యాహ్న భోజనం పథకం కింద అన్నిపాఠశాలలకు సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం సరఫరా చేయడం జరుగుతుందని, జైల్లో శాఖలోని ఖైదీలకు సన్నబియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ సంవత్సరం మార్చి 15, డిసెంబర్ 24న వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజలకు నిత్యావసర వస్తువులను హోల్‌సేల్ సెల్లార్లు రిటైల్ వర్తకులు ఎక్కువ ధరలకు అమ్మడం జరుగుతుందని నాణ్యతలోపం కల్తీచేయడం బ్లాక్ మార్కెట్ మళ్లింపు వ్యతిరేక వినియోగదారుల చట్టం కింద అలా చేసిన వారిపై తనిఖీచేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వంట నూనెలు వ్యవసాయ విత్తనాలు కూరగాయలు, మాంసాహారం ఉత్పత్తులపై అలాగే పెట్రోలియం ఉత్పత్తులు అనగా డీజిల్ పెట్రోల్ ఎల్పీజి మొదలైన వాటిపై అక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం తగు చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. అవసరమైన వస్తువుల ధరల పర్యవేక్షణ కమిటీ బహిరంగ మార్కెట్ ధరలను నియంత్రించడానికి తన ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నామని ఏదైనా ఫిర్యాదు ఉంటే తనదృష్టికి గానీ కమిటీ దృష్టికి గానీ తీసుకరావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వినియోగదారుడు ఎక్కడైనా పౌరసరఫరాలో పొందడంలో అన్యాయానికి గురైతే కస్టమర్ టోల్‌ఫ్రీ నంబర్ 1967, కస్టమర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1800 4254 614 సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని ఎం.రోజారాణి, డిఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా కొనసాగుతున్న షటిల్, బాట్మింటన్ పోటీలు



**మరిపెడ, జనవరి 20, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ కేంద్రంలోని ఇండోర్ స్టేఇయంలో ఈ నెల 19 నుండి జరుగుతున్న జాతీయ స్థాయి షటిల్, బాట్మింటన్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో, క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్ మ్యాచ్‌లు హోరాహోరీగా కొనసాగాయి. దేశంలోని అనేక రాష్ట్రాల నుండి యువ క్రీడాకారులు, క్రీడాకారిణులు తమ సత్తా చాటుతున్నారు. ఈ క్రీడలను వీక్షించేందుకు జిల్లా కలెక్టర్ కె. శశాంకతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ఇండోర్ స్టేడియంకు చేరుకున్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మరిపెడ, జనవరి 20, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని గిరిపురం గ్రామంలో రైతువేదికలో నిర్వహిస్తున్న కంటివెలుగు పనితీరును, ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్యాధికారి రవిని ఆదేశించారు. వృద్ధుల కొరకు టెంట్ల కింద కుర్చీలు ఏర్పాటుచేయాలని, 18 సం॥లు దాటిన ప్రతివారు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. విధుల పట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించిన కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో తొర్రూరు ఉపవైద్యాధికారి మురళీధర్, తహశీల్దారు పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో ధన్‌సింగ్, ఏపివో మంగమ్మ, ఏపిఎం రాములు, తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న హుండీ లెక్కింపు



**ఐనవోలు, జనవరి20, ప్రభాతవార్త** ఐలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం హుండీ లెకి  ్కంపు చేపట్టారు. 5.1.23వ తేదీ నుండి 20.1.23 వరకు 15 రోజులకుగాను స్వామివారికి భక్తులు చెల్లించిన కానుకలతో పాటు వివిధ టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం రూ.65,92,207ల నగదు రాగా అందులో హుండీల ద్వారా రూ.39,42,517లు టికెట్లతో రూ.26,45,690లు వచ్చింది. అంతేకాకుండా మిశ్రమ వెండి,బంగారం లభ్యం కాగా తిరిగి హుండీలో వేశారు. గత సంవత్సరం జాతర కంటే రూ.20,13,169లు పెరిగినట్లు ఆలయ ఈవో తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ పరిశీలకులు జి.సంజీవరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రమేష్, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎస్సై గుగులోతు వెంకన్న, శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప చారిత్రక ఆధ్యాత్మిక ప్రాంతం పాలకుర్తి

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, జనవరి20 ప్రభాతవార్త :** గొప్ప చారిత్రక ఆధ్యాత్మిక ప్రాంతం పాలకుర్తి అని, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే దేవాలయాలకు పూర్వవైభవం వచ్చిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నూతన కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అత్యంత నిర్లక్ష్యానికి గురైన మన దేవాలయాలు, మన కవులు, కళాకారులకు తెలంగాణ వచ్చాకే తగిన గౌరవం, గుర్తింపు దక్కిందన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో దేవాలయాల అభివృద్ధి జరుగుతున్నదని అతిపురాతన, కాకతీయ కాలం నాటి దేవాలయాల పునరుద్దరణ చేపడుతున్నట్లు తెలిపారు. పాలకుర్తి, బమ్మెర, వల్మిడి కారిడార్‌ను సరాంగసుందరంగా తీర్చిదిద్దుతున్నామని, పాలకుర్తి గొప్ప క్షేత్రం అని ఇది చారిత్రాత్మకం, మహిమాన్వితమైన ఆధ్యాత్మిక కేంద్రమన్నారు. పాలకుర్తి కవులు, కళాకారులకు పుట్టినిల్లు అని, తొలి తెలుగు ఆదికవి పాల్కురికి సోమనాథుడు మనవాడు కావడం మన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌లో జరిగిన సమయంలో ఆ ప్రాంగణానికి పాల్కురికి సోమనాథుడు పేరుపెట్టి గౌరవించుకున్నామని, పాలకుర్తి, బమ్మెర, వల్మిడి దేవాలయాలను కారిడార్‌గా రూ.62కోట్ల 50లక్షలతో అభివృద్ధి జరుగుతుందన్నారు. 150కోట్లతో పాలకుర్తి చుట్టు రోడ్లను డబుల్‌రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు, సెంట్రల్‌లైటింగ్, సీసీరోడ్లు వంటి వాటితో అభివృద్ధి జరుగుతుందన్నారు. పాలకుర్తితోపాటు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలోని దేవాలయాన్ని ఆధునీకరించే పనులు నడుస్తున్నాయని సీఎం కేసీఆర్ అడిగిన వెంటనే కాదనకుండా డబ్బులు ఇస్తున్నారని ఆ నిధులతో దేవాలయాల అభివృద్ధి అద్భుతంగా జరుగుతుందని మంత్రి దయాకర్‌రావు అన్నారు. ఈ దేవాలయ అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునిత, ఈవో రజనీకుమారి, పర్యవేక్షకులు కవిత, దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఎంపీపీలు నల్ల నాగిరెడ్డి, బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటీసీలు పి.శ్రీనివాసరావు, సత్తెమ్మ, భార్గవి, మండలాల పార్టీ అధ్యక్షులు పి.నవీన్‌కుమార్, దయాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు నర్సింహారెడ్డి, డి.యాకూబ్, సిహెచ్.సంధ్యారాణి, వేణుగోపాల్, రామన్న, రాములు, నర్సయ్య, రమేష్, కుమారస్వామి, సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి, ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్క ఇల్లు కరెంటు మీటర్‌తో ఉండాలి

### హన్మకొండ సర్కిల్ హౌస్ ఎడిఈ అశోక్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 20:** మండలంలో ప్రతి ఒక్క ఇల్లు కరెంటు మీటర్‌తో ఉండాలని హన్మకొండ సర్కిల్ హౌస్ ఎడిఈ అశోక్ అన్నారు. శుక్రవారం దామెర గ్రామంలో సంధర్శించి గ్రాస్తులతో మాట్లాడుతూ అక్రమంగా కరెంటు ఉపయోగించు కోకూడదని అనా చేస్తే కరెంటు చౌర్యం కింద కేసులు నమోదు చేయాల్సి వస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీలు కులం దృవీకరణ పత్రం ఆధార్ కార్డ్ సమర్పిస్తే 850 రూపాయలకే మీటరును అమరుస్థామని కరెంటు చోరీలకు పాల్పడకూడదని తెలిపారు. కరెంటు బావుల వద్ద కరెంటు ప్రమాదాలు జరగకుండా కెపాసిటర్లు వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈ లక్ష్మన్ నాయక్, స్వామి నాయక్, లైన్‌మేన్ బాలరాజు, గ్రామ సర్పంచ్ చల్ల రవిందర్ రెడ్డి, ఎంపిటిసి గొర్రె ఆదాం గ్రామస్తులు పాల్గొన్నారు.

